ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 03, మే 2023 16 పేజీలు





16లో...

## 28న ఖమ్మం లకారంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

-జూనియర్ ఎన్టీఆర్‌ను కలిసి ప్రారంభ ఏర్పాట్లపై చర్చించిన మంత్రి పువ్వాడ

## పెళ్లి ముహూర్తాలకు.. వేళాయే..!

నేటి నుంచి మోగనున్న మేళ తాళాలు

కొనుగోలుదారులతో దుకాణాల్లో సందడి



ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త :

ఏప్రిల్ మాసంలో మూఢాలు కావడంతో నెల రోజులు శుభకార్యాలు నిలిచి పోయాయి. కాగా నేటి నుంచి మంచి రోజులు ఉన్నాయి. దీంతో శుభముహూర్తాలకు శ్రీకారం చుడుతున్నారు. వివాహాలతో పాటు నూతన ఇళ్ల నిర్మాణం, ఉపనయనాలు, గృహప్రవే శాలు తదితర శుభ కార్యక్రమాలు

2 లో..









16లో...

## పిరికిపంద చర్యలకు పాల్పడుతూ నీతులు వల్లిస్తున్న మావోయిస్టు పార్టీ

-ఏఎస్పీ పరితోష్ పంకజ్









2లో...

## పూసిన మే పుష్పం



# శుభ ముహూర్తాలకు వేళాయే!

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించేందుకు ప్రజలు సమాయాత్తం అయ్యారు. ముఖ్యంగా కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. దీంతో కళ్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. వివాహాలకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కొనుగో లుదారులు దుకాణాలకు క్యూలు కట్టారు. దీంతో దుకాణాలు కళకళలాడుతున్నాయి.

మంచి రోజులు వచ్చాయంటే ప్రజలు శుభ కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఏ శుభ కార్యం చేపట్టినా ముందుగా విఘ్నేశ్వరుడి పూజతో ప్రారంభిస్తారు. ఎలాంటి విఘ్నాలు జరగకుండా చేపట్టిన కార్యక్రమం నిరి ్వఘ్నంగా పూర్తి కావాలని మంచి ఉద్దేశ్యంతో విఘ్నేశ్వర పూజ చేస్తారు. అందుకే ప్రతి సంవత్స రం హిందువులు జరుపుకునే పండుగల్లో ముందుగా వినాయక చవితి వస్తుంది. విఘ్నేశ్వర నవరాత్రులు అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరుపుకుంటారు. వీధుల్లో, వాడల్లో ఎక్కడ చూసినా విఘే ్నశ్వర విగ్రహాలు ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించి చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి అవ్వాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారు. శుభ ఫలితాలు పొందుతారు. ఈ క్రమంలోనే శుభకార్యాలు కూడా మంచి రోజుల్లోనే జరుపుకోవడం ఆనవాయితీ. ఆధునిక యుగంలో మంచి రోజులకు శుభ కార్యాలకు మరింత ప్రాధాన్యత పెరిగింది. ఏ చిన్న పనిని ప్రారంభించాలన్నా ముందుగా మంచి రోజు చూసుకుంటారు. వేదపండితులు, పురోహితులు పంచాంగాలలో మంచి రోజులు చూసి చెప్పిన మీదట వారి సూచనల మేరకు ప్రజలు పనులు ప్రారంభిస్తారు. ఈ సం ప్రదాయం ఏళ్ల తరబడి వస్తుంది. ఆధునిక యుగ ంలో మంచి రోజులు చూసుకుని పనులు ప్రారంభి ంచాలనే ఆలోచన ఆచార ం ప్రజల్లో పెరిగిందనడంలో అతిశయోక్తి లేదు. ఏప్రిల్ మాసంలో శుభముహూర్తాలు లేకపోవడంతో ఎన్నో శుభకార్యాలు, పనులు చేపట్టాలనుకున్న వారు నిలిపివేసుకున్నారు. మూఢాలు కావడంతో నెల రోజులు శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ నెల 3 నుండి మంచి రోజులు ఉన్నాయి. దీంతో శుభముహూర్తాలకు శ్రీకారం చుడుతున్నారు. వివాహాలతో పాటు నూతన ఇళ్ల నిర్మాణం, ఉపనయనాలు, గృహప్రవేశాలు తదితర శుభ కార్యక్రమాలు నిర్వహించేందుకు సమాయాత్తం అయ్యారు. మే 3 నుండి రెండు నెలల పాటు మంచి రోజులు ఉండడంతో మేళతాళాలు మోగనున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా శుభకార్యాల సందడి కనిపిస్తుంది. ముఖ్యంగా కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేసుకున్నారు. దీంతో కళ్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. వివాహాలకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కొనుగోలుదారులు దుకాణాలకు క్యూలు కట్టారు. కొనుగోలుదారులతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. నెల రోజులుగా ముహూర్తాలు లేక పురోహితులు ఖాళీగా ఉంటున్నారు. రేపటి నుండి వారు కూడా శుభ కార్యక్రమాలతో బిజీ కానున్నారు. కొంత మేరకు ఆదాయం కూడా రానుంది. నెల రోజుల క్రితమే కళ్యాణ మండపాలు, భాజాభజంత్రీలు మాట్లాడుకున్నారు. కొంత మేరకు అడ్వాన్స్ కూడా చెల్లించారు. ఇబ ్బంది లేకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. శుభలేఖలతో పాటు శుభకార్యాలకు సంబంధించి కార్డులను ప్రింట్ చేయించే పనుల్లో ఉన్నారు. దీంతో ఆఫ్‌సెట్ ప్రింటర్స్‌లో రద్దీ పెరిగింది. శుభకార్యక్రమాల సందర్భంగా భోజనాల నిమిత్తం వంట మనుషులను కూడా ముందుగానే మాట్లాడుకున్నారు. అడ్వాన్స్‌లు కూడా చెల్లించారు. కళ్యాణ మండపాల్లో డెకరేషన్, లైటింగ్ తదితర పనులు చేసే వారిని కూడా ముందుగానే మాట్లాడుకున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా శుభ కార్యక్రమాల సందడి కనిపిస్తుంది. ఇదిలా ఉండగా జూన్ 19 నుండి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అధిక మాసం రావడంతో ఆగస్టు 18 వరకు ముహూర్తాలు లేవని పురోహితులు, వేదపండితులు పేర్కొన్నారు. తిరిగి ఆగస్టు 19 నుండి మంచి రోజులు వస్తాయి. అందులో శ్రావణ మాసం కావడంతో ఆగస్టు 19 తరువాత శుభకార్యాలు జరుపుకోవచ్చు. ఈ నేపథ్యంలో మే నెల 3వ తేదీ నుండి జూన్ 18 వరకు మాత్రమే మంచి రోజులు ఉండడంతో 45 రోజుల వ్యవధిలో పురోహితులు సూచించిన మంచి రోజులు ఎంచుకుని శుభకార్యాలు జరుపుకోవాలనే దృఢసంకల్పంతో ప్రజలు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ శుభకార్యాలతో పలు వృత్తుల వారు బిజీ కానున్నారు. ఆదాయ వనరులు పెంచుకోనునా ్నరు.

# రాష్ట్రంలోనే మోడల్ స్టేడియంగా రూపాంతరం

## ఖమ్మం జిల్లాకు ఖ్యాతిగా నిలిచిన మినీ స్టేడియం




**ఖమ్మం, మే 2, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలోని కల్లూరులో నిర్మించిన మినీ స్టేడియం రాష్ట్రంలోనే మోడల్ స్టేడియంగా రూపుదిద్దుకుంది. క్రీడలకు అనుగుణంగా రీ డిజైన్ చేసి, తక్కువ ఖర్చుతో ఎక్కువ క్రీడలకు ప్రాంగణాలు ఏర్పాటు చేసి జాతీయ స్థాయి క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దడం జరిగింది. రూ. 3.40 కోట్లు ఖర్చుతో ఇట్టి స్టేడియాన్ని నిర్మించారు. మినీ స్టేడియంను రికార్డు సమయంలో అనగా 10 నెలల కాలంలో పనులు పూర్తి చేసి క్రీడాకరులకు అందించడం జరిగింది. బాక్సింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన తెలంగాణకు చెందిన నిఖత్ జరీన్ పేరు చిత్ర పటంతో స్టేడియాన్ని ఆకర్షణీయంగా రూపుదిద్ది, క్రీడాకారులకు ప్రేరణగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మినీ స్టేడియంలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. జిల్లాలో మొట్టమొదటి కబడ్డి ఇండోర్ మ్యాట్స్ సౌకర్యం కల్పించడం జరిగింది. జాతీయ స్థాయి (2) బ్యాడ్మింటన్ వుడెన్, సింథిటిక్ మాట్స్ సౌకర్యం కల్పించారు. జిల్లాలో మొదటి సింథటిక్ బాల్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోనే రెండవ 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు చేశారు. రాత్రిపూట ప్రాక్టీస్‌కు అనుకూలంగా లైటింగ్ సౌక ర్యం ఏర్పాటు చేశారు. ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాలను కూడా ఏర్పాటు




చేయడం జరిగింది. 4 ఇండోరన, 7 అవుట్ డోర్ క్రీడలకు అనుగుణంగా స్టేడియం నిర్మాణం జరిగింది. ఇందులో అథ్లెటిక్స్ ట్రాక్స్, బాస్కెట్ బాల్, సింథటిక్ కోర్టులు, పుట్ బాల్, క్రికెట్ టర్ఫ్ వికెట్, వాలీబాల్, ఖోఖో, ఓపెన్ జిమ్, అవుట్ డోర్‌లో బాడ్మింటన్ , కబడ్డి, టేబుల్ టెన్నిస్, చెస్ ఇండోర్ క్రీడలున్నాయి. కల్లూరు ఇండోర్ స్టేడియంలో 6 వేసవి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి బ్యాడ్మింటన్, కబడ్డి, అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్, టేబుల్ టెన్నిస్, క్రీడలలో క్రీడాకారులకు శిక్షణ చర్యలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మీనీ స్టేడియాన్ని ఉపయోగించుకొని క్రీడలలో నైపుణ్యం సాధించి జాతీయ స్థాయిలలో రాణించేలా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల యవతలో ఎంతో నైపుణ్యం ఉందని అట్టి నైపుణ్యాన్ని శిక్షణతో మెరుగు పరిస్తే వెలుగులోకి వస్తుంది. క్రీడలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా,కండరాల దృఢత్వానికి ఎంతో దోహదపడతాయి. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విధులు వెచ్చిస్తూ జిల్లా కేంద్రాలలోనే కాకుండా మండల కేంద్రాలు, గ్రామాలలో తెలంగాన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో నియోజక వర్గంలోనే మిని స్టేడియంల నిర్మాణానికి చర్యలు చేపట్టి ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా వేగంగా అడుగులు వేయడం జరుగుతుంది.



# పూసిన మే పుష్పం...!

**మణుగూరు, ప్రభాతవార్త, మే2ః**

పినపాక ఏజేన్సీలో అరుదైన మే పుష్పాలు వికసించాయి. మణుగూరు మండల కేంద్రంలోని ఎండీ యూసఫ్ షరీఫ్ ఇంట్లో ఉన్న ఈ మే పుష్పాల మెక్కలు విరబుసినవి. సంవత్స రానికి ఒక సారి మాత్రమే పూస్తాయి. అది కూడా కేవలం మే నెల మధ్యలో మాత్రమే కనిపించే పూలు ఈ సారి ముందుగానే పూసాయి. ఇవి చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

# 'కాపు'ను అభినందించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:**



టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ మేడే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డు తీసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వ రరావు అభినందించారు. ఈ సందర్భంగా కాపు కృష్ణ, మున్సి పల్ చైర్‌పర్స న్ కాపు సీతాలక్ష్మీ దంపతులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీసునసలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుప తిరావు, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, జైపాల్, నరేష్, ఎంఏ రజాక్‌లు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిలో ప్రగతి కనిపించాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, మే2, ప్రభాతవార్త**

మన ఊరు.. మనబడి పాఠశాలల అభివృద్ధి పనులలో దశలవారిగా ప్రగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో డోర్నకల్‌లోని 6మండలాలు, పాలకుర్తిలో 2మండలాల్లో నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులపై సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మే మాసాంతానికి పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనులన్నింటిని త్వరితగతిన పూర్తిచేసి విద్యాసంవత్స రంకు తప్పనిసరిగా అందించాలన్నారు. 75శాతం పూర్తి అయిన పాఠశాలలకు పెంయింటింగ్ పనులు మొదలు పెట్టాలన్నారు. మండలస్థాయిలో ఎంపిడివోలు, ఎంపిఓలు, ఏ.ఈలు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ఉపాధిహామి పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు తనదృష్టికి తీసుకురావాలని జాప్యం చేయడం తగదన్నారు. డ్యూయల్‌డెస్కుల ఏర్పాట్లను అడిగి తెలుసుకొని గ్రీన్‌బోర్డులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షలో డి.ఈ.ఓ రామారావు, పంచాయతీరాజ్ ఈఈ సురేష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన రాష్ట్రటీం అధికారులు

**వేలేరు ప్రభాతవార్త మే 02:**

వేలేరు మండలంలోని గోల్లకిష్టం గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జనరల్ ఈక్విటీ కోఆర్డినేటర్ రాష్ట్రటిం సభ్యులు మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాల భవన నిర్మాణంలో భాగంగా మిగిలిపోయిన సివిల్ వర్క్స్ పనులను పరిశీలించారు. ఈ మేరకు పూర్తి అయిన పనులను పెండింగులో ఉన్న పనులను గుర్తించినట్లు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఈక్విటీ కోఆర్డినేటర్ శిరీష, రాధ, ఈఈ మదుసూదన్, డిఈ రవీందర్, ఏఈ కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో పూరిగుడిసె దగ్ధం

**కారేపల్లి, ప్రభాతవార్త, మే 2**

సింగరేణి మండలం గుంపెళ్లగూడెం గ్రామంలో మంగళవారం మద్యరాత్రి 2 గంటల సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గుగులోతు రాంజీ, గ్వాలి వృద్ధ దంపతుల గుడిసె దగ్గం అయింది.



వేసవి కాలం కావడంతో దంపతులు ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో ఒకే సారి మంటలు వెలువడటంతో బయటకు పరుగులు తీసారు. ప్రమాదాన్ని గ్రహించిన ఇరుగుపొరుగువారు మంటలు ఆర్పే ప్రయత్నం చేసారు. వృద్ధ





దంపతులు కట్టుబట్టలతో బయటపడ్డారు ఇంట్లో బియ్యం, సామానులు, పించన్ కార్డు అగ్ని కి ఆహుతయ్యాయి. గుడిసె పక్కన చిన్న డబ్బా కొటు ట పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. బాధితులు రాంజీ మాట్లాడుతూ తమ జీవనాదారం పూర్తిగా ఇంట్లో సామానులు పూర్తిగా కాలిపోయాయని అదికారులు, ప్రజాప్రతినిధులు తమకు న్యాయం చేయాలని కోరారు. సమాచారం తెలుసుకున్న స్తానిక సర్పంచ్ గుగులోతు రాములు అగ్ని ప్రమాద విషయాన్ని సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. ఈ ఘటన సమయంలో వృద్ధ దంపతులు ఆరుబయట నిద్రిస్తుంటంతో ప్రాణాలతో బయటపడగలిగారు. సకాలంలో



చుట్టు ప్రక్కల వారు స ్పందించి మంటలను అదుపుచేయడంతో భారీ ప్రమాదం తప్పింది. ఇంటిపక్కనే వరిగడ్డి వామి ఉండటం, ఆ సమయంలో ఈదురుగాలులు వీస్తుండటంతో సమీప ఇళ్లవారు భయాందోళనకు గురయ్యారు. మండల అధికారులు బాదిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహకారం అందివ్వాలని స్తానికులు కోరుతున్నారు.

# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : కాంగ్రెస్

**సత్తుపల్లి, మే 2, ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిరలోని ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం కొనగోలు చేస్తామని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ కేంద్రాలకు తీసుకెళ్లిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల కేంద్రాలలో ధాన్యం కుప్పలు తెప్పలుగా నిల్వ ఉండటంతో గత రెండు రోజుల క్రితం కురిసిన వార్షనికి ధాన్యం తడిచి ముద్దయిందని రైతులు కంట తడి పెడుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాలలో ధాన్యాన్ని తాలు మరియు తేమ శాతం పేరుతో కొర్రిలు పెడుతూ నాణ్యమైనటువంటి ధాన్యాన్నే కొనుగోలు చేస్తామని అంటూ ధాన్యం కాటా వేయకుండా రైతులు ఇబ్బందులు పెట్టడం మూలంగా నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కేంద్రాలలో వేలాది బస్తాలు నిలిచి పోయి ఉన్నాయన్నారు. ఇట్టి ధాన్యానికి సరైన భద్రత లేక పోవడం వల్ల అకాల వర్షం వల్ల తడిచి ముద్దైందని,

ఈ ధాన్యాన్ని ప్రభుత్వం బాధ్యత వహించి



పూర్తి స్థాయిలో రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఐఐసిసి మరియు టిపిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మండల, పట్టణ మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్ రాజు, గోళ్ల అప్పారావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పండించినటువంటి పంట చేతికి వచ్చిన తరుణంలో గిట్టుబాటు ధరకు అమ్ముకొని కుటుంబాలతో ఆనందంగా గడపాలని ఆశతో ఎదురు చూస్తున్న రైతన్నలకు అకాల వర్షాలు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు అన్నారు. ధాన్యం కంద్రాలకు తీసుకొచ్చినటువంటి రైతులు ధాన్యాన్ని సకాలంలో కాటా వేసినట్లయితే ఈ నష్టం జరగకండా ఉండేదని అన్నారు. కేసీఆర్

రైతు పక్షపాతి అని గొప్పలు చె ప్పడం తప్ప ఆచరణలో చేసిందేమీ లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు జరిగిన నష్టాన్ని అంచాన వేసి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని మండల, పట్టణ మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్ రాజు, గోళ్ల అప్పారావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తోట రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు, నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, హరిప్రసాద్‌రెడ్డి, రాయల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం నేత బానోత్ లక్ష్మణ్‌నాయక్ కు శ్రమ శక్తి అవార్డు



**కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన బానోత్ లక్ష్మణ్‌నాయక్ కు శ్రమ శక్తి అవార్డును ప్రధానం చేశారు .కార్మిక దినోత్సవం రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో శ్రమ శక్తి అవార్డు - 2023ను కార్మిక సంఘ నేత బానోత్ లక్ష్మణ్‌నాయక్‌కు అందజేశారు. గత 35ఏళ్ళుగా న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తూ కార్మిక సంఘానికి నాయకునిగా, దిక్సూచిగా మారి విశిష్ట సేవలు అందించినందుకు మంత్రులు కేటిర్, మల్లారెడ్డిల చేతుల మీదుగా శ్రమ శక్తి అవార్డును, ప్రశంసపత్రాన్ని అందించారు. లక్ష్మణ్‌నాయక్ ి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయం చేస్తూ వారి సేవలను సామాన్య ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశ్యంతో అతని కుమారుడిని కామేపల్లి జడ్పీటీసీగా రాజకీయ ప్రవేశం చేయించారు. ొ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, జడ్పీటీసీగా, నియోజకవర్గ నాయకునిగా ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు సేవలను అందిస్తున్నారు.

## కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:**

గత 4సంవత్సరాలుగా గ్రామ పంచాయితీలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా నేత మేకల మల్లికార్జున్‌రావు కోరారు. మంగళవారం కామేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో దీక్షలు చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్యదర్శులు ఆందోళన బాట పట్టడంతో గ్రామ పంచాయితీల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి చిన్న పనికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయితీ కార్యాలయాలకు వచ్చి కార్యదర్శులు విధుల్లో లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. పల్లె ప్రగతి ద్వారా గ్రామాల రూపురేఖలు మారడంలో పంచాయితీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమైనదని, పచ్చదనం పరిశుభ్రతకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులు గ్రామ పంచాయితీలకు రావటం ఇందుకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్యదర్శులను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు ఎస్.శేషయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్.వంశీ, మండల నాయకులు నాగేశ్వరరావు, కొండ రవి, సురేష్, తిలక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### సింగరేణి పోలీసులకు చిక్కిన దొంగలు

### ఆటో, కాఫర్ వైర్లు స్వాధీనం



**సత్తుపల్లి, మే 2, ప్రభాతవార్త:**

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో కాఫర్ వైర్ దొంగ



తనం చేయడానికి వచ్చిన 4 దొంగలను సింగరేణి పోలీస్ ఇన్స్‌పెక్టర్ కె. సత్యనారాయణ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ... ఉదయం 5. గంటల ప్రాంతలో జేవీఆర్ ఓసీ డంపింగ్ యార్డు ఎదుట చౌడవరం వెళ్లే రోడ్డులో ఆటో నెంబర్ టిఎస్. 28 టిఎ 4595 నెంబర్ గల ఆటోలో కేబుల్ వైర్‌ను లోడ్ చేస్తున్న వ్యక్తులను పెట్రోలింగ్ చేస్తున్నటువంటి సింగరేణి పోలీసుల కంట పడ్డారు. వెంటనే ప్రదేశం వద్దకు వెళ్లగా కేబుల్ వైర్‌ను నలుగురు వ్యక్తులు ఆటోలో లోడ్ చేస్తుండగా, ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. దొంగతనానికి గురైన కేబుల్ వైర్ విలువ రూ. 60 వేలు అని , కాపర్ వైర్ మరియు ఆటోను నలుగురు వ్యక్తులను సత్తుపల్లి పోలీస్‌లకు అప్పగించడం జరిగిందని ఇన్స్‌పెక్టర్ సత్యనారయణ తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**అశ్వారావుపేట రూరల్, మే 2 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామానికి చెందిన పాకనాటి సత్తిరాజు(48) పొలం పనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై తిరిగి స్వగ్రామం వస్తుండగా మార్గమధ్యలో అచ్యుతాపురం గ్రామానికి చెందిన యువకులు ద్విచక్రవాహనం ఎదురెదురుగా అదుపుతప్పి ఢీ కొన్నాయి. దీంతో సత్తిరాజుకు తీవ్ర గాయం కాగా అంబులెన్స్ సహకారంతో అశ్వారావుపేట కమ్యునిటి హెల్త్ సెంటర్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి ఆయన మరణించినట్లు దృవీకరించారు. పోలీస్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కార్యదర్శుల పోరాటానికి అండగా ఉంటాం

**కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:**



కామేపల్లి లో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ వారి దీక్షలో పాల్గొని మంగళవారం సంఘీభావంను వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, సర్పంచులు దారావత్ బాలు, లకావత్ సునీత, కోడెం సులోచన కూడా మద్దతు తెలిపారు. ప్రభుత్వం వారి సేవలను అన్ని రకాలుగా వినియోగించుకొని నాలుగేళ్ళు పూర్తి అయినా కూడా వారిని రెగ్యులర్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*మణుగూరు రూరల్,మే 02 ప్రభాతవార్త:*



మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మృతుని కుటుంబానికి ఆర్థిసాయం అందజేశారు. శివలింగాపురం గ్రామానికి చెందిన జినుగు సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్నూరు కాపు సంఘ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, వలసాల వెంకటరామారావు, దుర్గారావు, నాయుడు, లక్ష్మణరావు, రంజిత్‌కుమార్, గాండ్ల సురేష్, వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం, నిత్యావసరులు అందజేశారు. మేము సైతం మిత్రమండలి ఆధ్వర్యంలో శేషగిరి నగర్‌కు చెందిన వీరయ్య క్యాన్సర్‌తో మృతి చెందిగా దహన సంస్కారాల నిమిత్తం రూ.9,500 ఆర్థికసాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న వారికి మేము సైతం మిత్ర మండలి అండగా ఉంటుందన్నారు.

## రైతుకు గిట్టుబాటు ధర

**-పిఎసిఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు రూరల్,మే 02 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 100 కేజీలకు ఏ గ్రేడ్ రూ.2060, బి గ్రేడ్ రూ.2040 రైతుకు మంచి గిట్టుబాటు ధర కల్పిస్తుందని మణుగూరు మండల పిఎసిఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు మంగళవారం అకాల వర్షాల నేపథ్యంలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా మణుగూరు మండలం సమితి సింగారం పిఎసిఎస్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో లారీ ధాన్యం లోడును కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల కారణంగా రైతులు తగు జాగ్రత్తలు పాటించి కొనుగోలు కేంద్రం వారు ప్రకటించిన నియమ నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని తయూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాగళ్ళ వెంకటేశ్వర్లు, సీఈఓ జ్ఞానదాస్, గుంటుపల్లి రాగవులు, శివ, సతీష్ రైతులు పాల్గొన్నారు.

## ఆత్మకమిటీ ఆధ్వర్యంలో మిర్చి రైతుకు సన్మానం

*సుజాతనగర్, మే 2 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం డివిజన్ ఆత్మకమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ రైతుకు రూ.10 వేలు నగదు బహుమతి, సన్మానం చేశారు. సుజాతనగర్ మండలం బేతంపూడి గ్రామ పంచాయతీ రైతు షేక్ ఖాజామియా మిర్చి, పత్తి సాగు చేసి అధిక దిగుబడులు, సేంద్రీయ పద్దతులల్లో వ్యవసాయం చేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యర్రకమంలో ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఏడీఏ కరుణశ్రీ, ఆత్మకమిటీ డైరెక్టర్లు తమ్మిశెట్టి అశోక్ , దుంపల ఓం ప్రకాష్, మాలోత్ రాములు, షబ్బీర్, వినోద్‌లు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి 125 శాతం నమోదు

**-సమిష్టి కృషితోనే బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన**

**- వర్షపాతం 158 ఎంఎం శాతం నమోదు**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్**



*మణుగూరు, ప్రభాతవార్త, మే2:* సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి సంస్థ నిర్దేశించి బొగ్గు లక్ష్యం 9,68,000 లక్షల టన్నులకు గాను 12,07,653లక్షల టన్నులు సాధించామని ఏరియాలో 125 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు జీఎం దుర్గం రాంచందర్ తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితోనే సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించామని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిపైనే ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గడిచిన మాసంలో 11,70,501 లక్షలటన్నులు బొగ్గు రవాణ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఓబీ బర్డెన్ 15.00లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 14.90 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందన్నారు. గత నెల ఏరియాలో 158ఎంఎం శాతం వర్షపాతం నమోదైనట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, డీజీఎంలు సలగల రమేష్, కె.వెంకట్రావ్, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, డివైసీఎంవో మేరీకుమారి, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు అలర్ట్.. విస్తృత తనిఖీలు

**- పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలను అప్రమత్తం చేసిన డీఎస్పి రాఘవేంద్రరరావు**

*మణుగూరు రూరల్,మే 02 ప్రభాతవార్త:* చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా దంతెవాడలో పోలీసులను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు కల్వర్టు కింద మందుపాతర అమర్చిన ఘటనలో 11మంది పోలీసులు ప్రాణాలను కోల్పోయిన నేపథ ్యంలో..నక్సలైట్ ప్రభావిత ప్రాంతల్లో ప్రమాద దృష్ట్యా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు అన్ని సరిహద్దు ప్రాంతాల్లోనూ అలర్ట్ అయ్యారు.





మణుగూరు డిఎసి ్ప రాఘవేంద్రరరావు పర్యావేక్షణలో సిఐ.ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సైలు రాజ్‌కుమార్, పురుషోత్తం 20మంది పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కల్వర్టులను, బ్రిడ్జి పాయింట్‌లను తనిఖీ చేశారు. పోలీస్‌శాఖ జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టింది. అందులో భాగంగా మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలను మణుగూరు డీఎస్పి అప్రమత్తం చేశారు. మండల పరిదిలోని, రామానుజవరం, దమ్మక్కపేట, సాంబాయిగూడెం గ్రామాల మధ్య ప్రధాన రహదారులపై వచ్చి వెళ్లే వాహనాలను, కల్వర్టులను, పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు గ్రామాలైన పినపాక మండలం దుగ్గినేపల్లి , కరకగూడెం మండలం అనంతారం గ్రామాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తనిఖీల్లో సిఐ ముత్యం రమేష్, ఎస్సైలు రాజ్‌కుమార్, పురుషోత్తం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రియదర్శినిలో ప్రాంగణ నియామకాలు

*ఖమ్మం విద్యావిభాగం, మే 2, ప్రభాతవార్త:* ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగన కళాశాలలో నోషియల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఢిల్లీ వారిచే రెండు రోజుల పాటు రిక్రూట్మెంటన డ్రైవ్ నిర్వహణ జరిగింది. మొదటి రోజు ప్రాథమిక రాత పరీక్ష ,బృంధ చర్చ, రెండవ రోజు సాంకేతిక పరీక్ష, వ్యక్తిత్వ పరీక్ష, హెచ్.ఆర్. ఇంటర్వ్యూ లలో విద్యార్థులను వడపోసి ఎంపిక నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన 15 మంది విద్యార్థినులు ఉద్యోగానికి ఎంపికైనట్లు, ఎంపికైన విద్యార్థునులకు ట్రైనింగన కల్పించడం జరుగుతుందని, వారిని హైదరాబాదు బ్రాంచ్‌లో నియమిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వైస్



ప్రెసిడెంట్ రామన్ గ్రోవర్, ఆపరేషన్స్ హెడ్ కామిని సైనిలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు ప్రసంశించారు. విద్యార్థులు తాజా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన పెంచుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రిన్సిపల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థిణులను శిక్షణ కార్యక్రమాలకు ప్రోత్సహించడంతోపాటు వారిని నైపుణ్యమైన విద్యను కల్పించడంలో ఎప్పుడు ముందంజలో ఉంటామని అన్నారు. వివిధ విబాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్‌సిఎఫ్ వర్క్ 2023 జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టు

## : విఠపు బాలసుబ్రహ్మణ్యం

*నల్లగొండ టౌన్, మే 2 ప్రభాతవార్త*



అఖిల భారత ఉపాధ్యాయ ఉద్యమ జాతీయ నాయకులు, యుటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అమరజీవి దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా మంగళవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర లాంఛనంగా ప్రారంభిస్తున్న కుటుంబ సంక్షేమ నిధి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తలెట్టిన నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ 2023 జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టు లాంటిదని, మత మౌఢ్యం గల దేశాలలో మాదిరిగా పూర్వ ప్రాథమిక విద్య నుండి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు పూర్వకాలంలో ప్రాచీన భారతదేశంలో అవలంభించిన హిందూ వాదాన్ని చొప్పించాలని కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతుందని, దేశ చరిత్రను పూర్తిగా వక్రీకరిస్తూ ఇతర మతాల రాజుల చరిత్రను పుస్తకాల నుండి చెరిపి వేస్తున్నారని అందువల్ల రాబోయే తరాలకు వాస్తవాలు తెలియకుండా పోతాయని, ఇది జాతీయ సమైక్యతకు మంచిది కాదని తెలిపారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ నిధి అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని, రామిరెడ్డి ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సంక్షేమానికి ఒక విధానం ఉండాలని కోరుకునే వాడన్నారు. వారి మేధస్సు నుండి పుట్టిన ఆలోచనే ఈ కుటుంబ సంక్షేమ నిధి కార్య క్రమమన్నారు. దీనిలో సంఘం లోని ప్రతి ఒక్కరు సభ్యులుగా చేరి వివిధ కారణాల వలన మరణించిన సభ్యుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కుటుంబ సంక్షేమ నిధి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, సిహెచ్. దుర్గాభవాని, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, సంయుక్త, కృష్ణమూర్తి, మాణిక్‌రెడ్డి, రాజశేఖరెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రానికి తాళం వేసిన రైతులు

*నాంపల్లి, మే 2 ప్రభాతవార్త*



నాంపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొద్ది రోజులుగా లారీలు రాలేదని, గన్ని బ్యాగులు లేవని రైతులు తీవ్ర ఆందోళన చెందగా జిల్లా ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించారు. ఆ సంతోషాన్ని రైతులకు దక్కకుండా హమాలీలు క్వింటాలుకు రైతులు హమాలీ ఖర్చులకు రూ. 52 చెల్లిస్తుండగా రైతులు చెల్లించే డబ్బు సరిపోవడం లేదని అదనంగా రూ. 2 వేల నుండి 5 వేలు వరకు చెల్లిస్తేనే వారి ధాన్యాన్ని తూకం వేస్తామంటూ హమాలీలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డబ్బులు లేని రైతులు తమ వరి ధాన్యాన్ని తూకం వేయాలని హామీలను అడిగినా హమాలీలు పట్టించుకోలేదు. అదనపు డబ్బులు ఇచ్చిన రైతులకు చెందిన ధాన్యం తూకం వేస్తూ ఇవ్వని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారీలు ప్రవేశించి నిజమైన రైతులను నిలువునా ముంచుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం తీసుకువచ్చిన రైతులే క్రమం పాటించడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. హామాలీలు డబ్బులు ఇవ్వని రైతుల ధాన్యం తూకం వేయకపోడంతో వ్యవసాయ మార్కెట్ గేటుకు తాళం వేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ అంబటి ఆంజనేయులు కొనుగోలు కేంద్రానికి చేరుకుని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఈవో శ్రీరాములును క్రమపద్ధతిలో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఆమె అధికారులకు సూచించారు. రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, రైతుల వద్ద నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# భార్యాభర్తల మనస్పర్ధలతో ఇరువురి మృతి

*నల్లగొండ టౌన్, మే 2 ప్రభాతవార్త*

భార్యాభర్తల గొడవల మధ్య ఒకరు క్రిమిసంహారక మందు తాగి, మరొకరు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మంగళవారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ సీఐ రౌతు గోపి తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని 11వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన చల్ల సుదర్శన్(31) పట్టణంలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నాడు. గత సంవత్సరం తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామానికి చెందిన యువతితో వివాహమైంది. గత నెలలలో భార్యాభర్తల మధ్య తగాదాలు రావడంతో ఏప్రిల్ 1న అతని భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపం చెందిన సుదర్శన్ ఏప్రిల్ 11న క్రిమిసంహారక మందు సేవించాడు. చికిత్స నిమిత్తం అతడిని ఆసుపత్రికి తరలించగా సుదర్శన్ చికిత్స పొందుతూ మే 1వ తేదీన అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుని సోదరుడు లింగస్వామి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా అక్కలాయగూడెం ప్రాంతానికి చెందిన పసుపులేటి చిట్టయ్య(50) సంగారెడ్డిలోని రాజోల్ గ్రామపంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. వీరిరువురికి గత కొంత కాలం నుండి మనస్పర్ధలు రావడంతో తెల్లవారుజామున అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి పాప, బాబు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాధు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విఓఎల సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన

*మాడ్గులపల్లి, మే 2 ప్రభాతవార్త*



తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విఓలు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె 17 రోజులకు చేరింది. మంగళవారం సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి సంపూర్ణ మద్ధతు ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. విఓఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు అందించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమె మ్రకు సిఐటియు సంపూర్ణ మద్ధతునిస్తోందన్నారు. విఓలతో కలిసి మోకాళ్లపై నిలబడి చెవులో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. విఓఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఎల సంఘం అధ్యక్షురాలు జిల్లా పుష్ప, దానియేలు పద్మ, యాదమ్మ, సంతోషి రేణుక, విష్ణుమూర్తి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీల కార్యదర్శుల సమ్మెకు వైస్ ఎంపిపి మద్ధతు

*వేములపల్లి, మే 2 ప్రభాతవార్త*




తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మె మంగళవారం నాటికి ఐదోరోజుకు చేరింది. జూనియర్ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మెకు వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధని సంఘీభావం ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో హరితహారం పల్లె ప్రకృతి వనాలు స్మశాన వాటికలు, డంపింగ్ యార్డుల నిర్మాణంలో వన నర్సరీల ఏర్పాటులో సీనియర్ పంచాయితీ కార్యదర్శులతో పాటు పనిచేసిన ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సమ్మె కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పూర్తి బాధ్యతలు పంచాయితీ కార్యదర్శులు మాత్రమే చేయడం జరిగిందన్నారు. పంచాయితీ కార్యదర్శులను గుర్తించి రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే

*వేములపల్లి, మే 2 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో మంగళవారం ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ సంఘం అధ్యక్షులు పురుషోత్వం జెండా ఆవిష్కరించి అమర వీరులకు జోహార్లు అర్పించిన అనంతరం యూనియన్ సభ్యులు ట్రాక్టర్లలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమదోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికులకు స్ఫూర్తినిస్తూ వేసిన ముందగే మేడే అన్నారు. ఈకార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు సర్దార్ సైదులు, శీలం వెంకన్న, పల్లె దుర్గయ్య, పల్లె గోవర్ధన్, గుర్రం జీవన్‌రెడ్డి, పిట్టల నవీన్‌తోపాటు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపిన గుర్రం సత్యం

*మునుగోడు, మే 2 ప్రభాతవార్త*



సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు విధులు సక్రమంగా నిర్వహించి పచ్చని పారిశుద్య గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచ్‌లతో పాటు పంచాయితీ కార్యదర్శులు కూడా కీలకభూమిక పోషించారని, వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

*చిట్యాల రూరల్, మే 2 ప్రభాతవార్త*

చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా అధికారి మహ్మద్ మహబూబ్, జిల్లా కార్యదర్శి ఇమాం కరీం సహకారంతో ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. ఈ నెల 31 వరకు నిర్వహించనున్న శిక్షణా శిబిరాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాకీ శిక్షకుడు ఓర్సు విజయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, విద్యా కమిటీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, నూతి వెంకటేష్, మోర ధనుంజయ్, పున్న విష్ణు తదితరులు పాల్గొన్నారు.






# ములకలపల్లిలో కుండపోత వర్షం

-అన్నదాతకు తీరని నష్టం

-కల్లాల్లో తడిచిన ధాన్యం రాశులు

-లబోదిబోమంటున్న రైతులు







ములకలపల్లి, మే 2 ప్రభాతవార్త :

ఏజెన్సీ మండలమైన ములకలపల్లిలో అకాలవర్షం మంగళవారం సాయంత్రం కుండపోతగా కురిసింది. దీంతో మండలంలో వరిసాగుచేస్తున్న రైతులు, కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతులకు తీరని నష్టం కలిగింది. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి విలయతాండవంతో అకాలవర్షం రైతుల పుట్టి ముంచిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలవ్యాప్తంగా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో రైతులు తమ ధాన్యాన్ని కలాల్లో ఆరబోసుకోగా ఆ ధాన్యం తడిచి ముద్దయింది. కొన్ని చోట్ల రైతులు ముందుగానే ధాన్యం రాశులపై బరకాలు కప్పినప్పటికీ వాటి చుట్టూ వరదనీరు చేరడంతో ఎంతో కొంత ధాన్యం తడిచిపోయింది. రైతులు హడావుడిగా కల్లాల్లో తడుస్తున్న ధాన్యం చూసి తడవకుండా చేసేందుకు నానా తంటాలు పడ్డారు. తడిచిపోతున్న ధాన్యం రాశులను చూసి రైతుల కంట కన్నీరే విం గి లి న ట్లైం ది. ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్లెదుటే నీళ్లపాలు కావడంతో రైతుల వేదన అంతా ఇంతా కాదు. నిద్రాహారాలు మాని వ్యవసాయం చేసి చివరకు చేతికి పంట వచ్చే సమయానికి ప్రకృతి కన్నెర్ర చేయడంతో నిండా మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు ఆక్రందన చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపోయిన పంటకు ఎకరానికి నష్టపరిహారం ఇవ్వాలని, తడిచిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరుతున్నారు. మంగళవారం మండలంలోని షూరిటీ రాజు, బొజ్జ తిరుపతిరెడ్డి, మరాటి సత్యం, బొట్ల శివయ్య, ఎర్ర ఇష్‌బాబు, వైరు తిరుమలేశు, సాయిబాబు, గాడిద వెంకటేష్, కాంపాటి పిచ్చయ్య, ముత్యాల వెంకన్న, లలితారావు, తమ్మిశెట్టి శ్రీనులకు చెందిన ధాన్యం తడిచి తీరని నష్టం జరిగిందని రైతులు వాపోయారు.

## ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారం : జెడ్పీటీసీ

లక్ష్మీదేవిపల్లి, మే 2 - ప్రభాతవార్త:



సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తేనే పరిష్కరించబడతాయని, గత కొన్ని రోజులుగా గ్రామ కార్యదర్శులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంతక్క అన్నారు. మంగళవారం వారి సమ్మెకు ఆమె సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎంతో కష్టపడి ప్రభుత్వం చేపట్టిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తమవంతు బాధ్యత వహిస్తున్నారని అన్నారు. అంత బాధ్యతాయుతంగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను తక్షణమే పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఉద్యమం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, గతంలో అనేక ఉద్యమాల ద్వారానే కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముక్కెర శిరీష, సర్పంచ్‌లు నరేష్, శేఖర్‌లు పాల్గొన్నారు.

## ఉచిత కరాటే, హాకీ శిక్షణ శిబిరాలు ప్రారంభం

లక్ష్మీదేవిపల్లి, మే 2 - ప్రభాతవార్త:



జిల్లా యువజన, క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు కరాటే, హాకీ శిబిరాలను శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళావాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ భూక్యా సోనా ప్రారంభించారు. వేసవి కాలంలో విద్యార్థులు తప్పక ఈ శిబిరాల్లో పాల్గొని శిక్షణ పొందాలని అన్నారు. ఉచితంగా కరాటే, హాకీ క్రీడల్లో మెళకువలు నేర్పించడం జరుగుతుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, లగడపాటి రమేష్‌చంద్, కరాటే మాస్టర్ శ్రీధర్, గుండపనేని సతీష్, మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న వీహెచ్‌పీ సభ్యులు

పాల్వంచ, మే 2 - ప్రభాతవార్త:

మండలంలోని ఉల్వనూరు దగ్గరలో ఉన్న లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీలో వెలిసిన సమ్మక్క సారలమ్మ గద్దెలను వీహెచ్‌పీ సభ్యులు దర్శించుకొని పూజలు చేశారు. వీహెచ్‌పీ రాష్ట్ర అర్చక పురోహిత్ ప్రముఖ్ వోరుగంటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ... ఆదివాసీల ఆరాధ్యదైవం సమ్మక్క సారలమ్మలను ఈ రోజు దర్శించుకోడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ప్రతీ ఆదివాసీ గ్రామంలో ఆదివాసీ, గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడిదేశి వెంకటేశ్వర్లు, తేజావత్ రాములు నాయక్, చిలుకూరి నాగేశ్వరరావు, చిట్టెంశెట్టి లక్ష్మ్య, గంగాధరి సీత, సానబోయిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన విజయబాయి

జూలూరుపాడు, మే 2 - ప్రభాతవార్త:



మండలంలో బానోత్ విజయబాయి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. అన్నారుపాడు గ్రామంలో ముళ్లపాటి వెంకటేశ్వరరాజు అనారోగ్యంతో మరణించడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాలులర్పించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గ అభ్యర్థి విజయబాయి ఈ పర్యటన జరిపారు. అదే విధంగా ఇటీవల మృతి చెందిన భీమ్లా తండాలో మరణించిన సట్టు వెంకయ్య, గుగులోత్ హేమ్లా కుటుంబాలను పరామర్శించారు. ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, సాయల కృష్ణయ్య, పోతురాజు నాగరాజు, నరేష్, చారీ, కిషోర్, రాందాస్ నాయక్‌లు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జూలూరుపాడు, మే 2 - ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో మంగళవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాల్గొని లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కల్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను మొత్తం 46 చెక్కలు అందించారు. కల్యాణలక్ష్మీ చెకునకలు 43, బీమా చెక్కులు 2, బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ 1 మొత్తం లబ్దిదారులకు పంపిణీ చేశారు. తహసీల్దార్ శారద, వైస్ ఎంపీపీ గాదె నిర్మల, పొన్నెకంటి సతీష్, సీనియర్ నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు, చింతలతండా సర్పంచ్ భూక్యా రాములు, శాంతిరాం, రామిశెట్టి రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

## పెసా గ్రామసభలో పల్లెలను అభివృద్ధి పథంలోకి నడుపుతాయి

పాల్వంచ టౌన్, మే 2 - ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి మినీ పార్లమెంట్ పెసా గ్రామసభలే పల్లెలను అభివృద్ధి పథకంలోకి నడుపుతాయని, లక్ష్మీదేవిపల్లి ఉల్వఊరు గ్రామ పంచాయతీ ప్రజలు పలు ఎజెండా అంశాలతో మంగళవారం నిర్వహించిన పెసా గ్రామసభ విజయవంతం అయింది. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ బిక్షం, ఉపాధ్యక్షుడు వజ్జా వెంకటేశ్వర్లు, పెసా కార్యదర్శి కాలం నర్సింహారావు, ఉప సర్పంచ్ వజ్జా నరేషలు సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. ఆదివాసీ చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామసభ నిర్వహణ వాటి విధానాలు గురించి క్షుప్లంగా వివరించారు. తదనంతరం పలు ఏజెండా అంశాలు సొంత ఇంటి స్థలం కలిగిన వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని, చేపల సొసైటీ ఏర్పాటుకు, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెసా కమిటీ సభ్యులు బానోత్ బిక్షం, వజ్జా వెంకటేశ్వర్లు, కాలం నరసింహారావు, వజ్జా నరేష్, పాయం నాగార్జున్, వజ్జా వాసు, నాగేశ్వరరావు, పాయం నాగేశ్వరరావు, ఎట్టి విశ్వనాథం, గుగులోత్ బద్యా తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం

**- ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా**



*చుంచుపల్లి, మే 2 -(ప్రభాతవార్త):* రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పెనగడప పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, ఎంఆర్‌వో వనమా కృష్ణప్రసాద్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, మండె వీరహనుమంతరావు, జక్కుల సుందర్, కరుణాకర్, కళావతి, నరసమ్మ, రాందాస్, రవి, శేషాద్రి వినోద్, బీఆర్ఎస్ నాయకులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతీరోజు తాగునీటిని సరఫరా చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, మే 2 - (ప్రభాతవార్త):*



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గత తొమ్మిది రోజులుగా కిన్నెరసాని మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే తనకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని, వెంటనే నీటిని అందించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రాకామేష్ డిమాండ్ చేశారు.బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. పట్టణంలో తాగునీరు రాక స్థానికులు ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే మాత్రం దర్జాగా ఉన్నారాని, అధికార ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారని, అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వేసవికాలం కావడంతో తాగునీటి సరఫరా కాక ఇంటిల్లిపాది నరకయాతన పడుతున్నారని అన్నారు. వెంటనే ప్రజలకు నీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, కల్యాణి, నిర్మల, వైశాలి, శాంభవి పాల్గొన్నారు.



## ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డైరెక్టర్ బలరాం

**- విధుల పట్ల అలసత్వం వహిస్తే ఊరుకోం**

*కొత్తగూడెం, మే 2 - (ప్రభాతవార్త):*



సింగరేణి కార్పోరేట్ ప్రధాన ఆస్పత్రిని డైరెక్టర్ (పా) ఎన్.బలరాం మంగళవారం సందర్శించారు. మెయిన్ ఆస్పత్రి వార్డులను, మెడికల్ స్టోర్‌ను తనిఖీ చేశారు. అత్యవసరమైన మందుల నిల్వలు అంశంపై ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు ఇందులో భాగంగా ఆన్‌డ్యూటీలో లేని ఒక ఫార్మాసిస్టును వెంటనే ఇతర ఏరియాకు బదిలీ చేశారు. అదే విధంగా భూగర్భగనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన సింగరేణి ఉద్యోగిని ఆరు నెలల పాటు సర్ఫేస్‌లో డ్యూటీ ఇవ్వాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అనంతరం వార్డుల పరిశీలనలో భాగంగా ఆస్పత్రి సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధులకు హాజరుకాని 20 మందికి హెచ్చరికలు జారీ చేయాలని సీఎంవో వెంకటేశ్వర్‌రావును ఆదేశించారు. ఆయన పర్యటనలో సీఎంవో వెంకటేశ్వర్‌రావు, ఏసీఎంవోలు విక్టర్ వందనం, సుజాత, సీనియర్ పీవో శ్రీనివాస్, ఎస్ఎస్‌వో హన్మంతరావు, డీజీఎం సివిల్ రాజశేఖర్‌లు పాల్గొన్నారు.






## వీవోఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

*కొత్తగూడెం టౌన్, మే 2 - (ప్రభాతవార్త):*



గత 16 రోజులుగా ఐకేపీ వీఓఏలు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ విభిన్న ప్రతిభా వంతుల సంఘం అధ్యక్షుడు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గుండపనేని సతీష్ మాట్లాడుతూ... ఎండనక వాననక తన న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని వీవోఏల డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కరించాలని, రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు హరితహారం, స్వచ్ఛభారత్, కరోనా సర్వే, శ్రీనిధి పొదుపు ఇలా అన్ని పనులు వారితోనే చేయిస్తున్నారని, వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటి నాగేశ్వరరావు, ఖాదర్‌బాబా, చాంద్‌పాషా, కరుణాకర్, అబ్దుల్ నయీం, సాయిబాబా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే సమస్యలపై చర్చించిన రజాక్

*కొత్తగూడెం, మే 2 - (ప్రభాతవార్త):*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో నెలకొన్న సమస్యలపై ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌తో మంగళవారం చర్చించారు. మ్యాన్‌రైడింగ్ కోసం చర్చించారు. గత కొన్ని రోజులుగా తమ సంఘం ఆధ్వర్యంలో చేసిన విజ్ఞప్తులకు స్పందించి ఇప్పుడు మ్యాన్ రైడింగ్ పనులను చేపట్టారని, వెంటనే ఆ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య పాల్గొన్నారు.

## గౌతంపూర్‌లో ఈద్‌మిలాప్

*కొత్తగూడెం టౌన్, మే 2 - (ప్రభాతవార్త):*

కార్మిక ప్రాంతమైన గౌతంపూర్‌లో ఈద్‌మిలాప్ కార్యక్రమాన్ని జేహెచ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. రుద్రంపూర్, రామవరం శాఖ అధ్యక్షురాలు ఫాతిమా రజాక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పర్వీన్నా మాట్లాడుతూ... మానవ జీవిత మర్మాన్ని వివరించే ఖురాన్ గ్రంథం అవతరణ ప్రారంభం అయిన నెల రంజాన్ అని, అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని అన్నారు అనంతరం అందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పర్వీన్, షైనాజ్, సత్యవతి, లక్ష్మీ, పర్వీనాలి, మహిళలు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు పెన్షన్, రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి

**- బీజేపీ ఓబీసీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ కేవీ రంగా కిరణ్**



*సుజాత నగర్, మే 2 -(ప్రభాతవార్త):* అర్హులైన నిరుపేదలందరికీ పెన్షన్లను, నూతన రేషన్ కార్డులను డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ మీడియా కో ఆర్డినేటర్ కేవీ రంగాకిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుజాతనగర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్ నేతృత్వంలో మండలంలో అర్హులైన నిరుపేదలకు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు, స్థానిక సమస్యలపై సుజాతనగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ యాకూబ్, తహసీల్దార్ సునీల్‌రెడ్డిలను కలిసి వినతి పత్రం అందించారు. ఉపాధి హామీ పథకం నిధులను వెంటనే మంజూరు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేంద్రబాబు, రాయుడు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చితలచెరువు శ్రీనివాసరావు, జల్లారం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




## శ్రీశ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి భక్తులు తరలిరండి

### -తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో కలియుగ దైవం శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి భక్తులు తరలి రావాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ దర్మ ప్రచార పరిషత్ దుమ్ముగూడెం ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 4వ తేదీన నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో టీటీడీ ఆధ్వర్యంలో మరియు గ్రామస్తుల సహకారంతో స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు, అందుకు భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు తరలి రావాలని ఆయన మంగళవారం దుమ్ముగూడెం మండలంలో కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. మహాక్రతువును జరిపించుకోవడానికి దేవదేవుడు శ్రీవెంకటేశ్వరస్వామి అమ్మవార్ల సమేతంగా ఏడుకొండలు దిగి స్వయంగా వేంచేస్తున్నారని భక్తులకు కన్నులపండువగా నిర్వహించే ఈ కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కళ్యాణం అనంతరం స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించాలని భక్తులందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నదీ తీరాన వెలిసిన



శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం వాస్తవ్యులు జమ్ముల తులసీ, బద్దెల సునీత, వారి కుటుంబసభ్యులు సమర్పించిన నూతన పట్టు వస్త్రములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ ప్రాంగణంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, పలువురు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి శ్రీశ్రీ జయంతి సభ

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో స్థానిక యుటీఎఫ్ కార్యాలయంలో మహాకవి శ్రీశ్రీ జయంతి సాహిత్య సంస్మరణ సభ నిర్వహించాచరు. సభకు మాల్యశ్రీ అధ్యక్షత వహించి శ్రీశ్రీ కవితా శైలిని వివరించారు. ఈ సందర్భంగా జీ.ఎస్.శంకర్‌రావు మాట్లాడుతూ .. శ్రీశ్రీ కవిత్వం రేపటి తరానికి అందజేయాల్సిన బాధ్యత మన తెలంగాణ సాహితీపై ఉందని, స్కూల్స్‌లో, కళాశాలలో పిల్లలు మధ్య కార్యక్రమం చేయడం వాళ్ళఖు కవితాసక్తిని, శ్రీశ్రీ భావజాలాన్ని అందజేయవచ్చునని అన్నారు. ముందుగా ప్రధాన కార్యదర్శి తాతోలు దుర్గాచారి స్వాగతం పలుకుతూ శ్రీశ్రీ గీతాన్ని ఆలపించారు. ఇంకా కవులు, గాయకులు, టీ.వీ.చలం, రాళ్ళబండి బాలాజీరాజు, బీ.రామాజు, ఈగపాటి రంజాన్, కే.నాగలక్ష్మి, క్షత్రియ నాగమణి, కే.భాస్కరరావు, కే.జ్యోతి, ప్రియాంక, తిరుపతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను వేధించిన బిజేపీ ఎంపీని కఠినంగా శిక్షించాలి -ఐద్వా

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



జాతీయ క్రీడాకారులను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి డీ.సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం నాడు పట్టణంలో ఏఎంసీ కాలనీలో జరిగిన సిరసన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. దేశం తరుపున క్రీడల్లో పాల్గొంటూ దేశానికే పేరు తెస్తున్న క్రీడాకారులను సైతం బిజేపీ వదలటం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షురాలు వస్తేల జ్యోతి అధ్యక్షతన వహించగా బెల్లంకొండ కుసుమ, నాదెళ్ళ లీలావతి, సత్యవతి, లక్ష్మి, సుజాత, రమణ, హైమావతి, బుజ్జిలత, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4వ తేదీన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

### -విలేకరుల సమావేశంలో నిర్వాహకుల వెల్లడి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



పవిత్రమైన గోదావరి నది తీరమున నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని గొమ్మూరు కాలనీ శివారు నందు డాక్టర్ వీ.వీ.మల్లేశ్వరరావు, వ్యవసాయ క్షేత్రంలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరుగుతున్నట్లు విలేకరుల సమావేశంలో మంగళవారం నిర్వాహకులు వెల్లడించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం సాంప్రదాయబద్ధంగా టీటీడీ రిత్వికల ఆధ్వర్యంలో సాయంత్రం స్వామి వారి కళ్యాణ వేడుక అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. టీటీడీ నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను మూడవ తేదీ సాయంత్రంలోపు కళ్యాణ వేదిక వద్దకు చేరుకుంటాయిన వారు తెలిపారు. ఈ ఉత్సవ విగ్రహాలను మొరంపల్లి బంజర నుండి ఘనస్వాగతం పలకనున్నట్లు తెలియజేశారు. కళ్యాణ వేధిక అనంతరం తీర్ధప్రసాదాల అందజేసి, అనంతరం 10వేల భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకల్ప దాత డాక్టర్ వి.వి.మల్లేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, నిర్వహకులు పాల్గొన్నారు.

## మే 3,4 తేదీలలో రేలాపండుం ..

### -మే 5వ తేదీన గిరిజన ప్రజా బహిరంగ సభ

### -వివరాలు వెల్లడించిన మాజీ ఎంపీ మిడియం బాబురావు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర మూడవ మహాసభలు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగానే మే 3,4 తేదీల్లో ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవాలు (రేలా పండుం), మే 5న గిరిజన ప్రజాబహిరంగ సభ జరుపుతున్నట్లు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డా.మిడియం బాబురావు, ఆ సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య తెలిపారు. మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. మే 3,4,5,6 తేదీలలో ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవాలు (రేల పండుం) ప్రతి సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. గోండు, కొలం, కోయ, మన్నెవార్లు, నాయకపోడు, తోటి, ప్రధాన్, ఆందు, చెంచు తదితర 9 ఆదివాసీ జాతుల సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. సుమారు 1000 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొనన్నారని వెల్లండించారు. అదేవిధంగా మే 5వ తేదీన పట్టణంలో భారీ కళా ప్రదర్శన జరుగుతుందని, సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బహిరంగ సభ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ్మినేని వీరభద్రం,బృందాకారత్ హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో టీఏజీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సున్నం గంగా, టీఏజీఎస్ భద్రాచలం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కుంజా శ్రీను, సోయం జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా జడ్జి కోర్టు భవన సముదాయాల పరిశీలన

*కొత్తగూడెం లీగల్, మే 2 - ప్రభాతవార్త:*

జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మంగళవారం కోర్టు భవన సముదాయాల్లోని కోర్టు హాల్‌ను పరిశీలించారు. అదే విధంగా కోర్టుల స్టాఫ్ రూమ్‌లను, లైబ్రేరియన్ హాల్‌ను జడ్జిల భవనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ అనీత వాణికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, ఉపాధ్యక్షుడు దుండ్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, కాసాని రమేష్, యాసా యుగంధర్, సంతోష్‌లాల్ సాహు, ఏపీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, పీవీడీ లక్ష్మి, రామిశెట్టి రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టు ఫోరం బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడిగా ధానూరి శ్రీనివాస్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు మంగళవారం బూర్గంపహాడ్ దళిత జర్నలిస్టు ఫోరం కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కారపు రత్నకుమార్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం బూర్గంపహాడ్ మండల అధ్యక్షులుగా ధానూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శెట్టిగోపి, మండల ఉపాధ్యక్షులు సెనగ మల్లేష్‌ను నియమించడం జరిగింది. అనంతరం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ .. మండలంలో



దళిత జర్నలిస్టులు ఏకం కావాలని దళిత జర్నలిస్టుల హక్కులకై దళిత జర్నలిస్టు ఫోరం ఆవిర్భవించిందన్నారు. అనంతరం బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు మాట్లాడుతూ .. అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బూర్గంపహాడ్ మండలంలోని దళిత జర్నలిస్టులను ఏకతాటిపై తీసుకొస్తామని అన్నారు.

# పలు డివిజన్‌లలో ఆకస్మికంగా పర్యటించిన మున్సిపల్ కమీషనర్

**-పారిశుద్ధ్యంలో అలసత్వం వహించిన జవాన్‌లపై జరిమానా వేటు**

**-మళ్ళీ పునరావృతమైతే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరిక**



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : మున్సిపల్ కమీషనర్ మరియు శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా శానిటేషన్ విజిట్‌లో భాగంగా 32,25,39,36 డివిజన్‌లలో మంగళవారం పర్యటించారు. 32వ డివిజన్‌లో తడి చెత్త, పొడి చెత్త సిగ్రిగేషన్ని పరిశీలించారు. అంతే పబ్లిక్ టాయిలెట్స్‌లని కూడా పరిశీలించారు. 32 డివిజన్‌లో సరిగ్గా చెత్తను సేకరించట్లేదని ఎక్కడ పడితే అక్కడ చెత్త ఉంచుతున్నారని గమనించారు. డివిజన్ సంబంధిత జవాన్‌ను ఇంతకు ముందే హెచ్చరించినా కూడా తను అలానే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయకుండా రోడ్డు మీద రోడ్డు వెంబడి చెత్త కుప్పలు ఉంచడం చెత్త కుప్పలు రెండు రోజులకు కూడా తీయకుండా ఉంచటాన్ని కమిషనర్ గమనించి



జవాన్‌కు రూ.2వేల జరిమానాను విదించారు. ఇంకోసారి ఇలా జరిగితే శాఖ పరమైన చర్యలు తీసుకోమని అసిస్టెంట్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రతి రోజు ప్రతి డివిజన్‌ను తప్పనిసరిగా విజిట్ చేయాలని ఎస్సైలను ఆదేశించారు. అదేవిదంగా 36వ డివిజన్‌లో కూడా చెత్త సేకరణ సరిగ్గా చేయడం లేదని గమనించిన కమిషనర్ అక్కడ జవాన్‌కు కూడా రూ.2వేల జరిమానా విధించాలని కమిషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగాన 25,36 డివిజన్‌లలో మరుగుదొడ్ల నిర్వహణ ఎలా ఉందని పరిశీలించారు.

# వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం, మే 2, ప్రభాతవార్త: జిల్లా యువజన, క్రీడా శాఖల ఆధ్వర్యంలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి క్రీడా శిబిరాలలో అథ్లెటిక్స్‌తో పాటు ఇతర క్రీడలల ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడలలో రాణించేలా కార్యచరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. క్రీడలలో నైపుణ్యాభి వృద్ధికి శిక్షణా శిబిరాలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 13, పట్టణ ప్రాంతాల్లో 25 క్రీడా






శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ ఇస్తున్నటువంటి ఈ క్రీడలలో రాణించాలని ఆకాక్షించారు. ఖమ్మం పెలివియన్ గ్రౌండ్‌లో ఆధునిక హంగులతో బాస్కెట్ బాల్ స్టేడియం అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెక్స్, జిమ్నాస్టిక్స్, టెన్నిస్, స్కేటింగ్, వాలీబాల్, బ్యాడ్మింటన్,స్విమ్మింగ్, ఆర్చరి, ఓపెన్ జిమ్, క్రికెట్ టర్ఫ్ వికెట్, కల్లూరు ఇండోర్ స్టేడియలో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, పుట్‌బాల్, క్రికెట్ టర్ఫ్ వికెట్, వాలీబాల్,ఖో.ఖో, ఓపెన్ జిమ్, బ్యాడ్మింటన్, కబడ్డి, టేబుల్ టెన్నిస్, చెస్, మరియు వైరా ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ క్రీడల ఏర్పాట్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడలు మనిషి ఆరోగ్యంగా, మానసికంగా, శరీర దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేస్తున్న ఈ క్రీడా శిబిరాలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు.

# నెట్ బాల్ క్రీడా కారులను అభినందించిన ఆర్‌జేసి కృష్ణ



ఖమ్మం, మే 2, ప్రభాతవార్త: గత నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ స్థాయి ఫాస్‌న ఫైవ్ నెట్ బాల్ పోటీలలో ఖమ్మం నుండి ఎంపికై తమ ప్రతిభను కనబరిచి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింజేసిన ఖమ్మం క్రీడా కారులను ఎస్.బి.ఐ.టి, విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ మంగళవారం అభినందించారు. ఈ పోటీలలో ఖమ్మం నుండి బాలుర జట్టుకు నలుగురు, బాలికల జట్టుకు ముగ్గురు క్రీడా కారులు ఎంపికై బాలికల జట్టు విజయం సాధించడంలో,బాలుర జట్టు ద్వితీయ స్థానం పొందేందుకు కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు కొదువ లేదని ఖమ్మం క్రీడాకారులు మరో సారి నిరూపించారని అన్నారు. ఇలాగే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఫణి, ప్రెసిడెంట్ దీపిక తదితరులు పాల్గొన్నారు.




# ఓపెన్ టెన్త్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



మున్సిపల్ కమిషనర్, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా ఓపెన్ టెన్త్ పరీక్షలు జరుగుతున్నటువంటి మాన్‌ఫోర్ట్ స్కూల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష రాయడానికి వచ్చే ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా చెక్ చేయాల్సిందిగా పోలీసు శాఖను ఆదేశించారు. ఎవరిని మొబైల్ తీసుకుని పరీక్ష కేంద్రాలలో ప్రవేశించకుండా చూడాలని అన్నారు.

# కార్మికుల కష్టాలు ఎరిగిన మహనీయుడు కేసిఆర్

**-కార్మికుల వేతనాల పెంపు పట్ల ఖమ్మం నగర మేయర్ హర్షం**

**-కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మేయర్ పూనుకొల్లు నీరజ**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



భారత రాష్ట్ర తెలంగాణ యూనియన్ (బీఆర్‌టీయూ) ఖమ్మం పట్టణ కార్యదర్శి బుర్రి వినయ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పాల్గొని ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనంలో రూ.1000లను అదనంగా పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తూ కార్మికుల కష్టాలను గుర్తించిన మహానీయుడు కేసిఆర్ అని వ్యాఖ్యానించారు. ఖమ్మం మున్సిపల్ కార్మికుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం నాయకులు మొట్టు కిరణ్, తిరుమల్‌రెడ్డి, జ్యోతి, బాబు, సత్య, ఉపేందర్, అశోక్, నాగమణి, సునీత, భారతమ్మ, లక్ష్మణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 6న రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్ష

ఖమ్మం విద్యావిభాగం, మే 2, ప్రభాతవార్త: ఈనెల 6వ తేదీన నిర్వహించే తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షకు 2023 విద్యాసంవత్సరానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు పరీక్షల కో- ఆర్డినేటర్ టి. శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు 22 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు 5,297 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12. గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశ్నాపత్రాల లీకేజీ, లభ్యతలకు సంబంధించిన వదంతులకు దూరంగా ఉండాలని, వారి దృష్టికి అట్టి వందతులు వస్తే వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌ల దృష్టికి తీసుకెళ్లినట్లు కో- ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## సెట్ క్వాలిఫై అయిన గడార సింతియా

ఎడ్యుకేషన్ కేయూ, మే2 ప్రభాతవార్త : యూనివర్సిటీ మహిళా కళాశాల సుబేదారిలో ఆంగ్ల విభాగంలో నాల్గవ సెమిస్టర్ చదువుతున్న గడార సింతియా 2022డిసెంబరులో జరిగిన స్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్ ఇంగ్లీష్ లిటరేచర్‌లో ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్.సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సింతియాను కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ సంఘం

కాటారం, మే 2, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు రూ.10లక్షల నిధులను మంజూరు చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అంబేద్కర్ యువజన సంఘం కాటారం మండల కన్వీనర్ ఇసునం మహేందర్, జిల్లా నాయకులు మంత్రి మధు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో కూడా అంబేద్కర్ భవనం కోసం రూ.20లక్షలు మంజూరు అయిన కానీ భవన నిర్మాణానికి కావలసిన స్థలం విషయంలో జాప్యం జరుగడం వల్ల మంజూరైనటువంటి నిధులు లాప్స్ కావడం జరిగిందని తెలిపారు. ఈసారి కూడా అలా జరుగకుండా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చొరవ తీసుకొని భవనం పూర్తయ్యే వరకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వారితో పాటు జిల్లా నాయకులు మెట్టు పురుషోత్తం, పోట్ల పోచయ్య, ఆత్కూరి బాలరాజు తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## నేడు వయోవృద్ధుల సంక్షేమంపై అవగాహన

మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నేడు తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిపి రత్నం సుబద్ర అధ్యక్షతన ఉదయం 11గంటలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేకాధికారి, జడ్పీటీసీ, ఎంపిపి, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, తహశీల్దార్, ఎస్ఐ, యంపిఓ, ఏపిఓ, ఐసిడిఎస్ అధికారులు, ఏపిఎం తదితరులు సకాలంలో హాజరై అవగాహన సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనకు ఆర్థిక సహాయాన్ని అందించండి

**-ఏఎమ్మార్‌కు తాడిచర్ల గ్రామస్థుల వినతి**

మల్హర్‌రావు, మే 2, ప్రభాతవార్త

ఈనెల 18నుండి 20వరకు మండలకేంద్రమైన తాడిచర్లలో బొడ్రాయి(గ్రామ దేవతల ప్రతిష్టాపన మహోత్సవం)కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి ఆర్థికంగా చేయూతనివ్వాలని గ్రామస్థులు మంగళవారం ఏఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..కంపనీ సిఎండి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చేయూతనిచ్చేందుకు తమవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు గ్రామస్థులు ఏఎమ్మార్ కంపనీ యజమాన్యానికి, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథ రాజ్‌కు, వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను హింసిస్తే కఠిన చర్యలు

**-కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాలి**

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన సదస్సు**



కాటారం, మే 2, ప్రభాతవార్త

తల్లిదండ్రులను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007పై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎంపిపి సమ్మయ్య అధ్యక్షతన మండలంలోని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఏర్పాటు చేసిన మండల స్థాయి అవగాహన కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..జన్మనిచ్చి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధుల పేరుతో వదిలించుకోవలనుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్ని జన్మలెత్తిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని అలాంటి తల్లిదండ్రులను శారీరక, మానసిక క్షోభకు గురి చేయడం సభ్యసమాజం తలతించుకోవడమేనని అన్నారు. తల్లిదండ్రులను, వృద్ధులను హింసిస్తే చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని ఎస్ఐ శ్రీనివాస్‌ను కోరారు. ఆస్తులను లాక్కొని తల్లిదండ్రుల బాగోగులు చూడని కొడుకులు, కూతుళ్ల పేరుపై ఉన్న ఆస్తులను తిరిగి వారి తల్లిదండ్రుల పేరుపై నమోదు చేయాలని తహశీల్దార్‌ను కోరారు. మార్పు అనేది ముందుగా మన ఇంటి నుండి ప్రారంభం కావాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని మరచి, వారి ఆస్తులు కాజేసే వారికి ఎలాంటి చర్యలు ఉంటాయి, వృద్ధుల సంక్షేమం కొరకు చట్టం ఏం చెప్తుంది అనే విషయాలను సఖి కేర్ వర్కర్ సరిత తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తహశీల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డి, సిడిపిఓ ఆర్.రాధిక, ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్, డిసిపిఓ వెంకటస్వామి, సూపర్‌వైజర్‌లు అరుణ, వీణ, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## 20లోగా పనులను పూర్తి చేయాలి

**-ఆదేశించిన అదనపు కలెక్టర్ దివాకర**

మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త



ఈనెల 20లోగా మన ఊరు మన బడి పనులను పూర్తి చేయాలని యస్‌యంసీ ఛైర్మన్‌లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని మాదారం, యామన్‌పల్లి, నల్లగుంట మీనాజీపేట గ్రామాల్లో మంజూరు చేయబడిన పనులను పరిశీలించారు. వారివెంట ఎంపిపి రత్నం సుబద్ర, జడ్పీటీసీ శారధ, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్, యంపిఓ శ్రీనివాస్ రావు, పిఆర్ డిఈ శేషగిరి రావు, ఏఈఈ సురేష్, సర్పంచ్‌లు అజీమా బేగం, బక్కయ్య, రాజయ్య, యస్‌యంసీ ఛైర్మన్‌లు ఉన్నారు.

## జేపిఎస్‌ల సమ్మెకు ప్రజాప్రతినిధుల మద్ధతు

మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు మండలంలోని ప్రజాప్రతినిధులు మంగళవారం మద్ధతు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఓపిఎస్, జేపిఎస్‌లందరినీ రెగ్యూలరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. మద్ధతు తెలిపిన వారిలో ఎంపిపి రత్నం సుబద్ర, జడ్పీటీసీ శారధ, వైస్ ఎంపిపి ఉమా-దేవేందర్ రెడ్డి, బోర్లగూడెం ఎంపిటీసీ వసంత-రూపానాయక్ తదితరులు ఉన్నారు.



# జేపిఎస్‌లను రెగ్యులరైజ్ చేయకుండా కాలయాపన సరైంది కాదు

**-డిమాండ్‌లను పరిష్కరించి చిత్తశుద్ధి చాటుకోవాలి**

**-జేపిఎస్‌ల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్ధతు..**



కాటారం, మే 2, ప్రభాతవార్త

జేపిఎస్‌లరు రెగ్యులరైజ్ చేయకుండా కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని, వెంటనే పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జేపిఎస్‌లు చేస్తున్నటువంటి నిరవధిక సమ్మె మంగళవారంకు ఐదవ రోజుకు చేరుకుంది. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జేపిఎస్‌లు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్ధతు ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్యలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పంచాయతీ కార్యదర్శులను గత నాలుగు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేయించుకొని రెగ్యులరైజేషన్ చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. వెంటనే పంచాయతీ కార్యదర్శుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తీసుకున్న ఏనిర్ణయానికైనా కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో మద్ధతు తెలుపుతు వారిక అండగా ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆంగోతు సుగుణ, బొడ్డు మల్లయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, కొత్తపల్లి సర్పంచ్ రఘురాం నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఆదివారంపేట మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతి రెడ్డి, నాయకులు చీమల రాజు, చీర్ల తిరుపతి రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, కర్క ఉమాశంకర్, ఓంసింగ్, జాగరి రాజబాపు, మేడిపల్లి కిరణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ముద్రగడ నియామకం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ఇల్లెందు పట్టణానికి చెందిన ముద్రగడ వంశీ నియమితులయ్యారు. ఈ మేరకు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రాన్ని మంగళశారం హైదరాబాద్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పరిశీలకుడు కంభంపాటి రాంమోహన్‌రావు, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు, రాష్ట్ర నాయకులు సాంబశివరావులకు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపాను ఇల్లెందు నియోజకవర్గంలో బలమైన శక్తిగా తయారు చేస్తానని ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా పోటీ చేసి విజయం సాధిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. తన



నియామకానికి సహకరించిన కార్యకర్తలు, మండలాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

**వంశీ ప్రస్థానం ఇదీ..**
తెలుగుదేశం పార్టీలో ముద్రగడ వంశీ ప్రస్తానం 1995లో మొదలైంది. సామాన్య కార్యకర్తగా మొదలు పెట్టిన ఆయన తెలుగుయువత జిల్లాస్థాయి నాయకునిగా, అప్పటి 8వ వార్డు అధ్యక్షులుగా తర్వాత జిల్లా సహాయ కార్యదర్శిగా, 2014లో మున్సిపాలిటీలోని 17వ వార్డులో పార్టీ తరుపున పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడారు. 2015 తుమ్మల నాగేశ్వరరావు పార్టీని వీడినా అధిక శాతం నాయకత్వం పార్టీని వీడినా తమ పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తగా ఉండిపోతానని ఎందరికో స్పూర్తిగా నిలిచారు. అనంతరం ఇల్లెందు పట్టణ కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షుడుగా, పార్లమెంటు ఉపాధ్యక్షుడిగా, కొనసాగుతూ ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఎన్ని వత్తిడులు వచ్చినా తెదేపా జెండాను వీడేది లేదని ఆయన స్పష్టం చేశారు. 2020లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీని మాత్రం విడనాడలేదు. వంశీకి పార్టీలో పదవి రావడం పట్ల నాయకులు పాలమాలు బాలకృష్ణ, చాందావత్ రమేష్‌బాబు, నర్సన్న, శ్యామ్‌తివారి, అయ్యోరి నాగరాజు, రాజుగౌడ్, కంది రవి, హైమద్, దాసరి గోపాలకృష్ణ, మాటేలా రత్నాకర్, రాజేష్, నవీన్, వినీత్‌లు హర్షం వ్యక్తం చేశారు.




## ఇల్లెందు ఏరియాలో 134 శాతం బొగ్గు ఉత్పత్తి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఏప్రిల్ నెలకు నిర్ధేశించిన లక్ష్యాన్ని దాటిందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాకు ఏప్రిల్ నెలకు నిర్ధేశించిన లక్ష్యం 2.60 లక్షల టన్నులకు గాను 3.48 లక్షల టన్నులు బొగ్గును ఉత్పత్తి చేసి 134 శాతంతో సింగరేణిలోనే అన్ని ఏరియాల కంటే ముందంజలో నిలిచిందన్నారు. ఇల్లెందు ఏరియాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన ఉద్యోగులకు, సూపర్వైజర్లకు, అధికారులకు, యూనియన్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఇదే విధంగా రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి సంస్థ పురోగతికి తోడ్పడాలని జీఎం తెలిపారు.

## శ్రమశక్తి పురస్కారం అందుకున్న రంగనాథ్‌కు సన్మానం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన మేడే వేడుకలలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి పురస్కారం అందుకున్న ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌ను సింగరేణి ఇల్లెందు ఏరియాలోని పర్సనల్ విభాగం నందు మంగళవారం సన్మానించారు. ఏరియా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేశారని, వారికి సౌకర్యాలు కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించారని, ఆయన చేసిన విశిష్ట సేవలకు ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్లుఓ కూడా ఇలాంటి చాలా అవార్డులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం ఆఫీస్ పిట్ కార్యదర్శి యాదగిరి, సీనియర్ అసిస్టెంట్లు అనిల్, లక్ష్మీనారాయణ, ఉద్యోగులు సాంబయ్య, రాకేష్, కిశోర్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన వదువుకి పుస్తెలతాడు బహుకరించిన ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
నూతన వధువుకి పుస్తెలతాడును ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బహుకరించారు. ఇల్లెందు మండల పరిధిలోని బొంబాయితండాకు చెందిన దివంగత బానోత్ రవి, కవిత దంపతుల కూతురు సింధు వివాహ నిమిత్తం నూతన వధువుకు పుస్తెలతాడు, మెట్టెలు, ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, యలమద్ది నరసింహారావులు పట్టు చీర, ఇల్లెందు మండల ఇన్‌ఛార్జి యలమద్ది రవి రూ.2 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పీవీ కృష్ణారావు, ఖమ్మంపాటి రేణుక, కవిత, అబ్దుల్ నబి, రాచపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ప్రీస్కూల్ మెటీరియల్ పంపిణీ

**టేకులపల్లి, ప్రభాతవార్త :**
ప్రధాన మంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన పథకం కింద, సింగరేణి, ఐటీడీఏల ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని 8 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేసి ప్రారంభించారు. ఐసీడీఎస్ టేకులపల్లి ప్రాజెక్టు పరిధిలోని బోడు సెక్టార్‌లోని బోడు-1, బోడు-2, కొత్తగూడెం-2, లక్యాతండా, కొప్పురాయి, లక్ష్మీపురం, మోదుగులగూడెం, వడ్డుగూడెం అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లల్ని ఆడించేందుకు ఉపయోగించే ప్రీస్కూల్ మెటీరియల్ రూ.3.50 లక్షల విలువైన మెటీరియల్‌ను పంపిణీ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో బోడు సర్పంచి ఇర్ప లక్ష్మీనారాయణ, కొప్పురాయి సర్పంచి చింత మంగమ్మ, కొప్పురాయి ఎంపీటీసీ, వార్డు సభ్యులు, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి



కె.ఎం.తార, సెక్టార్ సూపర్‌వైజర్ కె.సక్కుబాయి, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ నుండి లక్ష్మయ్య బహిష్కరణ

**గుండాల, మే 2 ప్రభాతవార్త :**



ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు రమణాల లక్ష్మయ్యను బహిష్కరిస్తున్నామని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుడుందెబ్బను విచ్చిన్నం చేసే దిశగా రమణాల లక్ష్మయ్య పనిచేస్తున్నాడని ఆరోపించారు. తుడుందెబ్బ ఆదివాసీ ప్రజల అభ్యున్నతికి, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకోసం అనునిత్యం పని చేస్తుందని వ్యక్తి గత ప్రయోజనాల కోసం పనిచేయదని ఆయన స్పష్టం చేసారు. తను వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం, రాజకీయ లబ్ది కోసం తుడుందెబ్బ నిర్ణయాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాడని రాష్ట్ర కమిటి సమావేశంలో పలుసార్లు మందలించినప్పటికీ తన ప్రవర్తలో ఎలాంటి మార్పులేకపోగా అక్రమ వసూళ్ళకి పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ రోజు నుండి తుడుందెబ్బకు రమణాల లక్ష్మయ్యకు ఎలాంటి సంబంధం లేదని ఆదివాసీ మేధావులు, ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు గమనించాలని కోరారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త

**కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం కొత్త లింగాల 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మంగళవారం ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత, పొదుపు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారం రోజుల పాటు నిర్వహించే విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఈ ఏ.సురేందర్, డిఈ ఎన్.రామారావుల సూచనల మేరకు సిబ్బంది రైతులకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఈ వైవి ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు కోరారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన పుస్తకాలను కొత్తలింగాల ఉపసర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా సిబ్బందికి అందజేశారు. తొలుత వాల్‌పోస్టర్లు ఏడీఈ ఆనంద్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తలింగాల సబ్ ఇంజనీర్ రేవతి, జెఎవో రాజసింహా, ఎస్ఎల్ఐ కరుణాకర్, లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, ఇతర సిబ్బంది, కొత్తలింగాల పరిధిలో ఉన్న రైతులు, ప్రజాప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## సీడీపీవో దయామణికి ప్రధానమంత్రి కార్యాలయం నుండి ప్రశంస, సర్టిఫికెట్ జారీ



**కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:**
కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణికి ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయం నుండి ప్రశంస పత్రాన్ని జారీ చేశారు. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే....భారతదేశ సైనికుల రక్షణ, సంక్షేమంకు సీడీపీవో దయామణి తన వేతనం నుండి ప్రతి నెల రూ.2వేలను వారికి అందజేయాలని భావించి ఏడాది పాటు పొదుపు చేసిన రూ.24వేల చెక్కును జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌కు గత మార్చి 18వ, తేదీన అందజేశారు ఆర్మీ వెల్ఫేర్‌కు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జీతం నుండి పొదుపు చేసిన డబ్బులను చెక్కు రూపంలో అందించి మానవత్వంతో పాటు దాతృత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచిన దయామణిని పాలన అధికారి అభినందించారు. సీడీపీవో దయామణి కృషి, పట్టుదల, దాతృత్వంను అంగన్వాడీ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు, ఉద్యోగులు ప్రశంసించారు. దయామణిని స్పూర్తిగా తీసుకొని మరికొందరు ముందుకు రావాలని కోరారు. రక్షణ వ్యవస్థకు, సైనికుల కుటుంబ సంక్షేమంకు వితరణ అందించటం తమకు ఎంతో ఆనందాన్నిచ్చిందని దయామణి ప్రభాతవార్తకు తెలిపారు. కాగా దయామణి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, అనాథలు, అభాగ్యులకు తమవంతు చేయూతను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ నేపథ్యంలోనే దయామణికి ప్రశంసపత్రాన్ని ప్రధానమంత్రి కార్యాలయం నుండి జారీ చేశారు. ఆ సర్టిఫికెట్ల ఆమె దాతృత్వాన్ని, సేవ నిరనతిని ప్రశంసించారు త ప్రధానమంత్రి కార్యాలయం నుండి సీడీపీవోకు ప్రశంసా పత్రం లభించడం పట్ల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, అంగన్వాడీ సూపర్‌వైజర్‌లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తల్లులు, గర్భిణీలు, మహిళలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.

## శాంతినగర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

అనంతగిరి, మే 2 ప్రభాతవార్త



మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కంటి సమస్యలతో ఎంతో మంది బాధపడుతున్న ఒదున వారందరినీ శిబిరానికి రప్పించి పరీక్షలు చేయించాలన్నారు. అవసరమైతే కళ్లద్దాలు ఇప్పించి ఉచితంగా ఆపరేషన్లకు ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, జడ్పీటీసీ కొణం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అక్బర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం

అనంతగిరి, మే 2 ప్రభాతవార్త



నాలుగేళ్ల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి చేసుకున్న పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ఐదు రోజులుగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిరసన చేస్తున్న సంగతి తెలిసిందే. మంగళవారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, ఖానాపురం గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మాల వెంకటప్పయ్య, వనుపల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి గురవయ్యలు కూడా పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు దొంగరి వెంకటేష్, స్వాతిశ్రీ, అజ్మత్‌అలీ, రజిత, శ్రీనివాస్, వీరప్రభాకర్, శ్రీకాంత్, సతీష్, గోపి, త్రివేణి, గురులక్ష్మి, సునీత, అక్షయ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, మే 2 ప్రభాతవార్త



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు సంపత్‌కుమార్, చైతన్యకృష్ణ, సునీత, నోముల మణికుమార్, ఉషశ్రీ, వంగవీటి గోపికృష్ణ, లక్ష్మీరాధిక, ఉపేంద్రచారి, సుప్రియ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడవల్లిలో హాత్‌సేహాత్ జోడు కార్యక్రమం



అశ్వారావుపేట రూరల్, మే 2 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ వగ్గెల పూజ పాల్గొని గ్రామంలో ఉపాధిహామీ పనులు జరుగుతుండగా కూలీలతో మాట్లాడారు. కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి కష్టసుఖాలను తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల పనిపథకం ప్రవేశపెట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షలు ఏకకాలంలో రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలెండర్, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు సహాయం, వరంగల్ డిక్లరేషన్ అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బూసి పాండురంగ, బండారు మహేష్, ఊకే ముత్తయ్య, గండికోట రాంబాబు, నరేష్, వెంకన్న బాబు, దుర్గారావు, హరికృష్ణ, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కామేపల్లి మండలం కెప్టెన్ బంజర సర్పంచ్ గుంపెనపల్లి అనంత రాములు మంగళవారం కోరారు. కెప్టెన్ బంజరలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆ య న మా ట్లా డు తూ అందరికీ వెలుగులు అందించటమే కంటి వెలుగు ప్రధాన లక్ష్యం అన్నారు. అంధత్వాన్ని తరిమికొట్టడమే అందరి ధ్యేయం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పంచాయితీ కార్యదర్శి రంజాన్, ఉప సర్పంచ్ ఏపూరి చిన్న నర్సయ్య, హెల్త్ సూపర్‌వైజర్ నరేందర్ నాయక్, ఏఎన్ఎం భూలమ్మ, ఆషాల్మిక్ రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో రాంబాబు




కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాంబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. మహిళల ఆరోగ్యం దేశాభివృద్ధికి సోపానం అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించి వైద్య సిబ్బంది చైతన్య పరచాలని కోరారు. ఎక్కువ సంఖ్యలో మహిళా ఆరోగ్య కార్యక్రమంలో మహిళలు పాల్గొనేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, పల్లె దవాఖాన వైద్యులు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సీడీపీవో నారపురాజు దయామణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, ఏఎన్ఎం గీత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపిడిఓకు పంచాయతీ కార్మికుల వినతి



దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓకు మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకృష్ణ, బసవయ్యలు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనంలో భాగంగా పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. కనీస వేతనం రూ.24వేలు ఇవ్వాలని, విధుల్లో మరణం సంభవిస్తే దహన ఖర్చులకు రూ.30వేలు ఇవ్వాలని, రూ.10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య బద్రత కల్పించాలని, ప్రతీ కార్మికుడికి 3 జతల యూనిఫామ్‌లు ఇవ్వాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమళ్ల రాంబాబు, గోద నాగేశ్వరావు, సహదేవుడు, గూడ వెంకటేశ్వరావు, సీతయ్య, నాగమణి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న పాలకులు



దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగం పూర్తిగా దళారీ, పెట్టుబడి వర్గాల చేతుల్లోకి పోతుందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు కిషోర్, అమర్లపూడి రాములు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్లగుంపు గ్రామంలో ప్రజాపంథా అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పోవడం, రుణాలు ప్రభుత్వాలు ఇవ్వకపోవడం వలన రైతులు అప్పులు తెస్తూ వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. కేంద్రం ఉపాధిపథకానికి నిధులు తగ్గించడంతో కార్మికులకు ఉపాధిలేకుండా పోతుందని అన్నారు. ఉపాధి కూలీలకు 200ల రోజులు పనిదినాలు కల్పించి రూ.600ల రోజుకూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు దుర్గమ్మ, కాక వెంకటేష్, కాక రమేష్, కుంజ కాంతారావు, పోతురాజు, రాముడు, చాప ముత్యాలరావు, వగ్గెల ప్రసాద్, శ్రీను, రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపిలో ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

పాలకవీడు, మే 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని శూన్యపహాడ్ ఐకెపి కేంద్రంలో నిల్వ ఉన్న 50 టన్నుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని గ్రామ రైతులు మంగళవారం శూన్యపహాడ్ – దామరచర్ల రోడ్డుపై సుమారు రెండు గంటలు ధర్నా నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీదేవి, ఎస్ఐ సైదులు ఐకెపి కేంద్రం వద్ద రైతులతో సంప్రదింపులు జరిపారు. అకాల వర్షంతో ఇప్పటికే ఇబ్బందులు పడుతుంటే ధాన్యం నాసిరకంగా ఉందంటూ మిల్లర్లు, అధికారులు కొర్రీలు పెడుతున్నారని రైతులు తమ ఆవేదనను అధికారులకు తెలియజేశారు. సివిల్ సప్లయ్ డిటి రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. తాలు లేకుండా చేయాలన్నారు. తాలు శాతం అధికంగా ఉంటే క్వింటాకు రెండు కెజిల తరుగు తీస్తున్నారని రైతులకు తెలియజేశారు. మిల్లర్లతో మాట్లాడి 40 కెజిల బస్తాకు 150 గ్రాముల ఎక్కువ బరువుతో తూకం వేసి మిల్లులకు పంపుతామన్నారు. దీంతో రైతులు అంగీకరించి ధర్నాను విరమించారు. నాలుగు రోజుల్లో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తామని అధికారులు తెలిపారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 2**

కారేపల్లిలో గల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు తెలంగాణ ప్రభుత్వం పారిశుద్య కార్మికులకు రూ. 1000 వేతనం పెంచటంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నిర్వహణలో పారిశుద్య కార్మికులదే కీలక పాత్ర అన్నారు. ప్రజా ఆరోగ్యం పరిరక్షణకు కార్మికులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పనితనాన్ని అవగాహన చేసుకుని వెయ్యి రూపాయలు అదనంగా వేతనం పెంచటం సంతోషకరంగా ఉందన్నారు నేడు పంచాయతీలలో పారిశుద్యం సజావుగా సాగుతుందంటే ప్రతి రోజు వారు చేస్తున్న శ్రమ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షులు పిలి్ల వెంకటేశ్వర్లు, మర్సకట్ల రోశయ్య, సొసైటీ డైరక్టర్ డేగల ఉపేందర్, పాతకమాలాపురం సర్పంచ్ గుగులోతు పద్మామంగ్యానాయక్, బానోతు వీరన్న (చక్రం), యర్రబెల్లి శ్రీను, తొగర శ్రీను , కొమరయ్య, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యుత్ ఆదా..రేపటి విద్యుత్ మిగులు

### -ఎడిఇ వై వి ఆనంద్‌కుమార్





**కారేపల్లి, ప్రభాతవార్త, మే 2**

విద్యుత్ వినియోగదారులు ప్రతి రోజు విద్యుత్‌ను ఎంత ఆదా చేసుకుంటే అది మరుసటి రోజుకు మిగులుగా ఉంటుందని విద్యుత్ శాఖ ఎడిఇ ఆనంద్‌కుమార్ అన్నారు. కారేపల్లిలో విద్యుత్ శాఖ సేఫ్టీ ప్రీకాషన్ అవగాహన కార్యక్రమంకు సంబందించి కారేపల్లి పంచాయతీ కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెగిపడిన విద్యుత్ తీగలను వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలను ముట్టుకోవడం వల్ల ఇటీవల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు స్థానికంగా గమనించిన వెంటనే సమీపంలోని విద్యుత్ అధికారికి తెలియజేస్తే వాటిని సరిచేస్తారన్నారు. అనుమతిలేని వ్యక్తులు వినియోగదారులు సర్వీసు వైర్లు, వీధి దీపాలు సరిచేయడం, పీజులను మార్చటం వంటి చేయడం వల్లనే విద్యుత్ ప్రమాదాలకు గురౌతున్నారన్నారు. రైతులు వ్యవసాయ పంపుసెట్లు వినియోగించినపుడు కరెంటు మోటార్లకు ఫుట్‌వాల్ వ్లు సర్వీసు వైర్లకు ఇన్సలేషన్ సరిగా లేకపోవడం వల్ల విద్యుత్ ప్రమాదాలకు గురౌతున్నారన్నారు. కరెంటు మోటార్ల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ప్రదానంగా ఇళ్లలో దండెంగా కట్టిన జీఐ వైరుకు విద్యుత్ ప్రసారం జరగటం వల్ల తడిబట్టలు ఆరవేసినపుడు ప్రమాదాలకు గురౌతున్నట్లు చెప్పారు. విద్యుత్ సరఫరా జరిగే వైర్ల వద్ద దండెలను కట్టవద్దని చెప్పారు. సెల్‌ఫోన్‌చార్జింగ్ చేస్తూ మాట్లాడటం కారణంగా కొన్ని సార్లు చార్జింగ్ వైరుకు విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదం జరుగుతుందని, సెల్‌ఫోన్ చార్జింగ్ చేస్తూ మాట్లాడవద్దన్నారు. ఇళ్లలో సాధారణ గుండ్రని పిలమెంటు బల్బులకు బదులుగా కంపాక్ట్ ఫ్లోరోసెంటు బల్బులను ఉపయోగించాలన్నారు. ఇంట్లో ఎవరూ లేనపుడు ప్యాన్లను లైట్లను ఆఫ్‌చేయాలన్నారు అదేవిధంగా నాణ్యమైన ఐఎస్ఐ మార్కు గల సా్టర్‌రేటెడ్ విద్యుత్ పరికరాలను వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు చేసిన సూచనలను వారి అభిప్రాయాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ అదెర్ల స్రవంతి ఎఇ భూక్యా విజయ్‌కుమార్, ఫోర్‌మెన్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో సదరం క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**వైరా, మే02,ప్రభాతవార్త:**

వైరాలోని ఎన్‌విఎస్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన సదరం క్యాంపును వైరా ఎమ్మెల్యే రాములునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఆసుపత్రికి ప్రాంగణంలో నిర్వహించే సదరం క్యాంపును వైరా నియోజకవర్గ దివ్యాంగుల సౌకర్యార్థం వైరాలో క్యాంపు నిర్వహణకు కృషి చేయడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను వారి ఆర్థిక పరిస్థితి స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వాల కంటే అధికంగా పెంచి రూ.3వేలు పెన్షన్ అందిస్తుందని ఆయన తెలిపారు. ప్రతిఒక్క దివ్యాంగులు సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, పార్టీ మహిళా పట్టణ అధ్యక్షురాలు బానోతు సుక్కుబాయి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, వార్డు కౌన్సిలర్లు డాక్టర్ దారెల్లి కోటయ్య, ధనేకుల వేణు, ఇమ్మడి రామారావు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం నాయకులు అధ్యక్షులు డాక్టర్ భూమాత కృష్ణమూరినత, సామాజికవేత్త డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా నాయకులు మచ్చా బుజ్జి, శ్రీరామాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, నాయకులు సూర్యదేవర శ్రీధర్, ఏదునూరి శ్రీను, 8వ వార్డు ఇంచార్జి నందిగామ మనోహర్, 7వ వార్డు ఇంచార్జి ఫణితి సురేష్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయండి

**వైరా, మే02,ప్రభాతవార్త:**

వైరా నియోజకవర్గ పరిధిలోని కొణిజర్ల మండలంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాల్లో మే7న హైదరాబాద్‌లో జరిగే బిఎస్పీ అధినేత్రి మాయావతి బహిరంగ సభను విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ ఇంచార్జి బానోతు రాంబాబు, స్వేరోస్ నెట్‌వర్క్, జిల్లా అధ్యక్షులు ఉదయ్‌స్వేరో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు అందరూ కలిసి బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి మాడుగుల శరత్, రవి, నల్లగట్ల ప్రవీణ్, సుందర్, ఆదాం, బాలక్రిష్ణ, విజయ్‌కుమార్, వినోద్ స్వేరోస్ తదితరులు పాల్గొన్నారు. చ






## కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 2**

రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుంపెళ్లగూడెం సర్పంచ్ గుగులోతు రాములు అన్నారు. మంగళవారం గుంపెళ్లగూడెం ప్రాధమిక పాఠశాలలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఎదుర్కోంటున్న ప్రజలకు కంటి పరీక్షలు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. శస్త్ర చికిత్స అవసరం అయిన వారికి కంటి ఆపరేషన్లు కూడా ప్రభుత్వమే చేస్తుందన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు అందజేస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైదా ్యదికారి హిమబిందు, సూపర్వైజర్ విజయ, ఎఎన్ఎంలు జర్పల పుష్ప, నాగమణి, ఆశాల బుచ్చమ్మ, సైదా, లలిత, గ్రామస్తులు గుగులోతు వీరబాబు, సైదులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళతో మహిళలకు ఆరోగ్యం



**వైరా, మే02,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మంగళవారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని అన్ని వర్గాల మహిళలకు మంచి అవకాశాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ స్నేహలత అన్నారు. మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ హోదాలో వైరా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి మహిళల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకొని ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మండల పరిధిలో మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 8రకాల జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 17 మంది రోగులను జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి సంధ్యారాణి, డిఎంహెచ్‌వో మాలతి, సిపిడివో శారదా శాంతి, స్థానిక ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఉదయలక్ష్మి, దేవిశ్రీ, సిహెచ్‌వో ధనలక్ష్మి, ఎంపివో జోస్నాదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు మాలతి, సరిత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిలిచిన కొనుగోళ్ళు

## అవస్థలు పడుతున్న రైతులు

కల్లూరు, మే 2, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు గత మూడు రోజులుగా నిలిచిపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, పేరువంచ, ముగ్గు వెంకటాపురం, పుల్లయ్య బంజర, చెన్నూరు, పోచవరం, ముచ్చారం, రావికంపాడు, యజ్ఞనారాయణపురం, లింగాల, వాచానాయక్ తండా, బత్తులపల్లి, కొర్లగూడెం, యజ్ఞ నారాయణపురం తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు గత 15 రోజుల క్రితం ప్రారంభించారు. ఈ కేంద్రాలలో గత మూడు రోజులుగా ధాన్యం సరఫరా చేసేందుకు లారీలు నిలిచిపోవడం వలన కాటా వేసిన ధాన్యం అమ్మేందుకు సిద్దం చేసిన ధాన్యం అమ్ముకునేందుకు కల్లాల్లో ఎంతో ఆశతో రైతులు ధాన్యం సిద్దం చేసిన ధాన్యం



అమ్ముకునేందుకు కల్లాల్లో ఎంతో ఆశతో రైతులు ధాన్యం సిద్దం చేసుకోగా అకాల వర్షం అకస్మాత్తుగా వర్షం రావడంతో పాక్షికంగా తడిసిపోయాయి. అడుగున్న ఉన్న ధాన్యం తడిసి మొక్కలు వచ్చాయి. కొనుగోలు కేంద్రాలలో ఇంకను 50 వేల క్వింటాళ్ళు సిద్దంగా ఉంచుకోగా 12 వేల మంది రైతులు ఎదురుచూపులతో ఉన్నారు. గత 15 రోజుల నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కేంద్రాలలోనే సౌకార్యలు



కొరత, గన్నీ సంచులు ఆలస్యం, లారీలు సరఫరా సక్రమంగా లేకపోవడం, మిల్లు యాజమాన్యాలు స్పందన తక్కువగా ఉండటంతో రైతులు అవస్థలు పడుతున్నారు. లారీల సరఫరాను పునరుద్దరించి ధాన్యం సరఫరా ఆగకుండా రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

తల్లాడ, మే 2, ప్రభాతవార్త

అకాల వర్షాల వలన పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసే కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతూ నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేసే సమయంలో నిర్లక్ష్యం చేయటం వలన వేలాది బస్తాల ధాన్యం తడిసి ముద్దయిందని, అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని విమర్శించారు. తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే కిసాన్ సెల్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు



కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికి కిరణ్‌కుమార్, కల్లూరు కిసాన్ సెల్ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ళ వెంకటేశ్వర్లు, బిసి సెల్ అధ్యక్షులు రాఘవ కటికి, నరసింహారావు, దుగ్గిదేవర కృష్ణయ్య, అయినాల మధుసూధన్‌రావు, పసుపులేటి అచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

# జీపి కార్యదర్శుల సమ్మెకు ఏఐటియుసీ మద్దతు

సత్తుపల్లి మే 2, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా గత ఐదు రోజులుగా పంచాయతీ కార్యదర్శులు చేపట్టినటువంటి నిరవధిక సమ్మె శిబిరాన్ని ఏఐటియూసీ జిల్లా నాయకులు నిమ్మటూరి రామకృష్ణ మంగళవారం కలిసి తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు గత ఐదు రోజులుగా సమ్మె చేపట్టడం జరిగిందని, పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ నాయకులో చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి విధులను ఫీల్డ్ అసిస్టెంట్లు ,వీఆర్‌ఏలు, కారోబార్, బిల్ కలెక్టర్‌కు అప్పగించడం సరైందికాదన్నారు. ఈ సమ్మెకు ఇతర శాఖలలో ఉద్యోగులు సహకరించాలని కోరారు. మూడేళ్ల ప్రొబేషనరి కాలం అని



మొదట్లో చెప్పి దాన్ని నాలుగేళ్లకు పెంచారని, ఆ గడువు పూర్తయినా వారిని పర్మినెంట్ చేయకపోవడం దారుణమని అన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు తడికమళ్ల యోబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

**జీపి సెక్రటరీలకు టిడిపి సంఘీభావం :**

గత ఐదు రోజులుగా తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని సమ్మె



చేపట్టినటుంటి కార్యదర్శులకు తెలుగు దేశం పార్టీ మంగళవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపింది. సిఎం కేసీఆర్ కార్యదర్శులకు ఇచ్చిన 317 జీవో ప్రకారం వారి కోరికలను పరిష్కరించాలని టిడిపి నాయకల బొంతు భాస్కర్‌రావు, కరకపూడి నాగ, పోట్రు రామారావు, కె. చెన్నకేశవ, తిమ్మిడి రాంబాబు, మధు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పారిశుద్ధ్య కార్మికులు

సత్తుపల్లి, మే 2, ప్రభాతవార్త:

పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ప్రభుత్వం వేతనాలు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సత్తుపల్లి మున్సిపాలిటి కార్మికులు స్థానిక రింగ్ సెంటర్‌లో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి కొబ్బరిబోండాల నీళ్లతో మరియు పుష్పాలతో అభిషేకాలు నిర్వహించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే సండ్ర చిత్ర పటానికి పూలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ,మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్‌లు ఎస్‌కె. చాంద్‌పాషా, అద్దంకి అనీల్, వల్లభనేని



పవన్, తడికమళ్ల ప్రకశరావు, అమరవరపు కృష్ణారావు, నడ్డి ఆనందరావు, వేములపల్లి మధు, మాధురి మధు, గఫార్‌ఖాన్, మదీనా పాషా, కంటి అప్పారావు, పర్వతనేని వేణు తదితరులు పాల్గొన్నారు.




## లంచం తీసుకున్న ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



పెనుబల్లి, మే 2, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకం లబ్దిదారుల నుండి లంచం తీసుకున్న ఎమ్మెల్యేలపై, వారి అనుచరులపై చర్యలు తీసుకుని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి, శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు పేర్ల మహేష్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొర్రా నరసింహారావు, మాదుగుల చిన్ని కృష్ణ, బానోతు రమేష్, నాయుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమ్మెతో స్థంభన



కల్లూరు, మే 2, ప్రభాతవార్త

కల్లూరు మండలంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గత ఐదు రోజులుగా చేస్తున్న సమ్మెతో పలు రకాల ధృవీకరణ పత్రాలు గృహ అనుమతులు, పంచాయితీ అభివృద్ధి, చెక్కులు, పలు ధృవీకరణ పత్రములు నిలిచిపోవడంతో అభివృద్ధి గ్రామపంచాయితీలలో కుంటు పడింది. దీంతో గ్రామపంచాయతీలలో ఉన్న ప్రజలు గత ఐదు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ పాలనలో అదనపు బాధ్యతలు తీసుకున్న కార్యదర్శులు అవగాహన లోపం వలన అలా వచ్చి ఇలా వెళ్ళిపోవడంతో ధృవీకరణ పత్రాలు నిలిచిపోవడం వలన గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామ పంచాయితీలలో నర్సరీల నిర్వహణ, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, పంచాయితీ నిర్వహణతో సమ్మెతో పాలన అస్తవ్యస్తంగా మారింది.

## దాసరి సేవా పురస్కారానికి నరేష్ ఎంపిక



తల్లాడ, మే 2, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గుమ్మా నరేష్ దాసరి సేవా పురస్కారం అందుకున్నారు. మంగళవారం హైద్రాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన దాసరి ఫిల్మ్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు వివి. వినాయక్, సి. కళ్యాణ్, తమ్మారెడ్డి భరద్వాజ, ముత్యాల సుబ్బయ్య, కృష్ణ వంశీ, బ్రహ్మానందం, అలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

# సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవం

*నడిగూడెం, మే 2 ప్రభాతవార్త*

మండలంలోని రత్నవరం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రధమ వార్షికోత్సవం ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. 3వ తేదీన గణపతి పూజ, దీక్షాధారణ, యోగశాల ప్రవేశం, గోపూజ, అగ్నిప్రతిష్ట, హోమాలు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 4న మహా మంగళహారతి, రుద్రహోమాలు, మంత్రపుష్పం, శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 5వ తేదీన మంటపారాధనలు, హోమాలు, అభయాంజనేయస్వామికి మూలమంత్ర హావనం, మహా పూర్ణాహుతి, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ప్రధమ వార్షికోత్సవం కావడంతో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

## తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి

*మునగాల, మే 2 ప్రభాతవార్త*

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు మే 7వ తేదీన హైద్రాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్ నందు బిఎస్పీ ఆధ ర్యంలో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బిఎస్పీ మండల అధ్యక్షుడు పి జాను, కత్తి నాగబాబులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా వారు స్థానికంగా మాట్లాడుతూ భరోసా సభకు బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్బంగా తెలంగాణ భరోసా సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోట మన్మథుడు, జె. జాను, ఎల్. మహేష్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవోపేతంగా శ్రీ కోదండరామస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



*నడిగూడెం, మే 2 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభం అయ్యాయి. పుణ్యాహవ చనం, అభిషేకాలు, అలంకరణ, విశేష హోమాలు, రామాయణ మంత్రహా వనం, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం కార్యక్రమాలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో పురోహితులు ఎంతో నిష్టతో కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నుల విందుగా తిలకించారు. భగవంతుని కృపకు పాత్రులయ్యారు. అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు అన్నదానం పాల్గొన్నారు, పలువురు దంపతులు వార్షికోత్సవం సందర్బంగా పీటలపై కూర్చున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

## 4న నృసింహ స్వామి జయంతి వేడుకలు

*మునగాల, మే 2 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రేపాల స్వయంభూ శ్రీలక్ష్మీనర్సింహస్వామి జయంతి వేడుకలను ఈ నెల 4న ఆలయంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి రంగా, దేవాలయ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా స్వామి వారికి విశేష అర్చన, గోక్షీర పంచామృతాభిషేకం, సుదర్శన నారసింహ హోమం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బిజేపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలి



*నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్త:*

దేశాన్ని విచ్చిన్నం చేస్తున్న బిజేపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలని సిపిఎం పార్టీ కొరట్లగూడెం జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం కోనాయిగూడెం గ్రామం నందు కొరట్లగూడెం సిపిఎం పార్టీ జోనల్ స్థాయి కమిటీ సమావేశం బండి రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో బిజేపి ప్రభుత్వం ప్రజల మధ్య విధ్వేశాలురెచ్చగొడుతూ ఓట్ల రాజకీయం చేస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికలలో తెలంగాణలో బిజేపిని ఎదుర్కొనేందుకు అధికార పార్టీతో కలిసి పని చేసేందుకు కమ్యునిస్టులు సిద్దంగా ఉన్నారని ఆయన చెప్పారు. సిపిఎం ఆధ్వర్యంలో పాలేరులో ఎర్రజండా ఎగరటం ఖాయమని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దేగల వెంకటేశ్వరరావు, శాఖ కార్యదర్శులు బోయినపల్లి కొండలరావు, మీగడ లింగరాజు, మారుతి గోవిందు, అమిరబోయిన బిక్షం, గురజాల ఉపేందర్, గాదె వెంకటేశ్వర్లు, దేగల హరిప్రసాదు, ఆంజనేయులు, కోటేశ్వరరావు, అడపాల రమణ, వాసంశెట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన



*ముదిగొండ, మే 2, ప్రభాతవార్త :*

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని నగత 5రోజులుగా మండల కేంద్రమైన ముదిగొండలోని ఎంపీడీవో కార్యాలయం ముందు కార్యదర్శులు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం కార్యదర్శులందరూ కళ్ళకు గంతలు కట్టుకొని వారి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... గడిచిన 4సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించి ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయితీ కార్యదర్శులు కూడా ప్రమోషన్ ఇవ్వాలని, పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. జీవో 317 వల్ల నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేసి పరస్పర బదిలీలు స్పౌస్ బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సమ్మెలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు షేక్ యాకుబ్‌పాషా, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సాహెబ్ అలీ, కోశాధికారి రాంబాబు, కార్యదర్శులు నరేష్, వెంకటేశ్వర్లు, సతీష్, నాగరాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల పంచాయతీ కార్యదర్శిగా శర్మ

*కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:*

జూనియర్ పంచాయితీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఎంవీఆర్ఎస్ శర్మను కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీ కార్యదర్శిగా ఎంపిడివో షేక్ సిలార్‌సాహెబ్ నియమించడంతో మంగళవారం ఆయన స్థానిక పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలన స్వీకరించారు. జడ్పీఎస్ఎస్ ముచ్చర్ల,జాస్తిపల్లి జూనియర్ అసిస్టెంట్‌ను పంచాయితీ సెక్రటరీగా తాత్కాలికంగా నియమించడంతో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*ప్రభాతవార్త-నల్లగొండ*

నియోజకవర్గంలో వివిధ కారణాల రీత్యా చనిపోయిన కుటుంబాలకి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లి రామరాజు భరోసా ఇస్తూ, ఆర్థిక సహాయం ఇస్తూ అండగా ఉంటున్నారు. మంగళవారం నల్లగొండ 8వ వార్డు లూయిస్ నగర్‌కి చెందిన బత్తుల వెంకటమ్మ కుటుంబానికి రూ.10వేలు, 20వ వార్డు పెద్దబండకు చెందిన కొడుదల కళ్యాణి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.




## వివోఏల గౌరవ వేతనం రూ.26వేలు ఇవ్వాలి



*నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయికి చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న వివోఏలకు నెలకు గౌరవ వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇన్సరెన్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని ఐకేపి వివోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుశీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి లోని వసుంధర ఒకేషనల్ కళాశాల నందు మండల ఏకేపి వివోఏల సంఘం అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుశీల మాట్లాడుతూ బైరవునిపల్లి వివోఏను అక్రమంగా తొలగించడం అన్యాయమని ఆమె చెప్పారు. బైరవునిపల్లి వివోఏను వెంటనే విధులలోకి తీసుకోవాలని ఆమె చెప్పారు. గత ఇరవై ఏళ్ళుగా వివోఏలుగా పని చేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కుర్రా శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి రమేష్, మండల ఐకేపి వివోఏల సంఘం అధ్యక్షురాలు నాగవెల్లి వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షురాలు మన్నె ఉమాదేవి, కార్యదర్శి పొనుగోటి నాగమణి, జాయింట్ సెక్రటరీ చిట్ల సుధారాణి, కోశాధికారి పసుపులేటి లక్ష్మి, నాయకులు నెల్లూరి శేషమ్మ, రూప, శైలజ, రమా, ఎస్‌కే.రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## సంఘీభావం తెలిపేందుకు తరలి వెళ్ళిన కాంగ్రేస్ శ్రేణులు



*నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్త:*

సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 47వ రోజు భువనగిరి యాదాద్రి జిల్లాలో కొనసాగుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రేస్ శ్రేణులు సంఘీభావం తెలిపేందుకు మంగళవారం నేలకొండపల్లి నుంచి భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ నియోజకవర్గం కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు చిట్ల సైదారెడ్డి, బాబు, యడవల్లి నాగరాజు, పెద్దపాక ముత్తయ్య, గట్టిగుండ్ల విజయ్, వెంకటేశ్వర్లు, నరేందర్, వేణు, బాషా, ప్రసాదు, ఉప్పయ్య, వినోద్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయిదవ రోజుకు నిరవధిక సమ్మె

*నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్త:*

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ధీక్షలు మంగళవారం నాటికి అయిదవ రోజుకు చేరాయి. జేపిఎస్‌లను క్రమబద్ధీకరించాలని, ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా మార్చి క్రమబద్ధీకరణ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తూ ప్లేకార్డులు ప్రదర్శించారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన సమ్మె ధీక్షలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బైరం దినేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు వీరబాబు, మహేష్‌రెడ్డి, నాగరాజు, ఏ.ప్రసాద్, కే.నాగేశ్వరరావు, ఎస్‌కే.ఇబ్రహీం, వి.గోపిక, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. ధీక్షకు మండల సిపిఎం నాయకుడు ఏటుకూరి రామారావు తమ మద్దతును, సంఘీభావం తెలిపారు. సమ్మె శిభిరాన్ని బిఎస్‌పి నియోజకవర్గం ఇంచార్జ్ బుర్ర ఉపేందర్ సంఘీభావం తెలిపారు.

# 28న ఖమ్మం లకారంలో ఎన్‌టీఆర్ విగ్రహావిష్కరణ

**-జూనియర్ ఎన్‌టీఆర్‌ను కలిసి ప్రారంభ ఏర్పాట్లపై చర్చించిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**

ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై విశ్వ విఖ్యాత నట సార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 54 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణకు సన్నాహాలు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎన్.టీ. రామారావు శత జయంతి సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి మే 28న తెలుగు సినీ నటుడు జూనియర్ ఎన్‌టీఆర్ ఆవిష్కరణ చేయనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సినీ హీరో జూనియర్ ఎన్‌టీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి విగ్రహావిష్కరణ ప్రారంభానికి



సంబంధించి ఏర్పాట్లపై వారు చర్చించారు. ఈ నేపథ్యంలో మే 28న శ్రీకృష్ణుడి అవతారంలో ఎన్‌టీఆర్ పర్యాటకులను ఆకర్షించనున్నారు. ఇప్పటికే విగ్రహం తయారు పూర్తి అయ్యి, విగ్రహ తరలింపుకు రంగం సిద్ధమైంది. మే 28న పండుగ వాతావరణంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ భారీ విగ్రహ ఆవిష్కరణను చేయనున్నారు. బేస్‌మెంట్‌తో కలిపి 54 అడుగులు ఎత్తు ఉండే ఈ విగ్రహంలో తల భాగం 5 అడుగులు, కాళ్ళ భాగం 5 అడుగులు, ఇక మొత్తం శరీర భాగం ఎత్తు 45 అడుగులు ఉండనుంది. ఎటు చూసినా 36 అడుగులు పొడవు, వెడల్పులతో వెయ్యి అడుగుల విస్తీర్ణంలో ఉండే బెస్‌మెంట్‌పైన ఈ విగ్రహాన్ని అమర్చనున్నారు. రూ.2.3 కోట్ల వ్యయంతో కానున్న ఈ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను పొందడంలో రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవ చూపారు. అవసరమయే నిధులను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, తానా సభ్యులతో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు వ్యాపారవేత్తలు, ఎన్నారైలు సహకరిస్తున్నారు. ఎన్‌టీఆర్ అభిమానులు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# కార్మికుల శ్రమకు.. ప్రోత్సాహకం

**వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ**

**పెంచిన వేతనాలు గ్రామపంచాయతీలే భరించాలి**





**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త**

నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటాయి. మార్కెట్‌లో ఏ వస్తువులు కొనాలన్నా ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవు. సామాన్యుల జీవనం భారంగా పరిణమించింది. ఒకవైపు చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నారు. చేస్తున్న పనికి వేతనాలు ఇవ్వడం లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు జరగడం లేదు. దీంతో కుటుంబాల పోషణ భారంగా పరిణమించింది. తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామాల్లో ఉపాధి అవకాశాలు లేక జీవనోపాధి కోసం ఎంతో కొంత వేతనానికి పారిశుద్య కార్మికులు పనిచేస్తున్నారు. వారి ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి కెసిఆర్ మేడే కానుకగా పారిశుద్య కార్మికులకు రూ. 1000 వేతనం పెంచుతున్నట్లు హామీ ఇచ్చారు. వేతనాలు పెంచాలని ఆయన అధికారులను ఆదేశించడంతో స్పందించిన అధికారులు వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 1 నుండే పెంచిన వేతనం అమలులోకి వచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శానిటేషన్ కమ్ మల్టీపర్పస్ కార్మికులకు సైతం పెంచిన వేతనం వర్తిస్తుంది. గ్రామపంచాయతీల్లో పనిచేసే శానిటేషన్, మల్టీపర్పస్ వర్కర్లతో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మెట్రో వాటర్ వర్కర్స్‌తో పాటు మల్టీపర్పస్ వర్కర్లకు పెంచిన వేతనాలు వర్తింపజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాల్లో నిరంతరం శ్రమిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు కొంత మేరకు న్యాయం చేయాలని ప్రభుత్వం యోచించి రూ. 1000 వేతనం పెంచింది. గ్రామాల్లో పారిశుద్య పనులను వారు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. గ్రామపంచాయతీలు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో గ్రామపంచాయతీ అవార్డులకు ఎంపిక కావడం వెనుక పారిశుద్య కార్మికుల శ్రమ, కృషి వెలకట్టలేనిది. చాలీచాలని వేతనాలతో విలువైన సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలు వారికి నెలకు రూ. 8500 వేతనం చెల్లిసు ్తంది. పెంచిన వేతనంతో రూ. 9500లకు వారి వేతనం చేరింది. అయినప్పటికీ పెంచిన వేతనం ప్రస్తుత పరిస్థితుల్లో సరిపోని పరిస్థితి. కనీసం నెలకు రూ. 20 వేలు వేతనం చెల్లిస్తే తప్ప కుటుంబాలు గడవని పరిస్థితులు ఉన్నాయి. గ్రామపంచాయతీలే ఈ వేతనాలను చెల్లిస్తున్నాయి. పెంచిన వేతనం సైతం వారే చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే కొన్ని చోట్ల నెలవారీగా వేతనాలు ఇవ్వకపోవడంతో మల్టీపర్పస్ వర్కర్స్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1,07,000 మంది పారిశుద్య కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. నెలవారీగా వేతనాలు ఇవ్వకపోతే ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. వేతనాల పెంపుతో పాటు నెలవారీగా చెల్లిస్తే తమకు వెసులుబాటు కలుగుతుందని వారు అంటున్నారు. జనాభాకు అనుగుణంగా గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్లను గ్రామపంచాయతీ పాలకవర్గాలే నియమించుకుంటారు. మండల పరిషత్, జిల్లా పంచాయతీ అధికారుల అనుమతితో మల్టీపర్పస్ వర్కర్లను నియమిం చుకుంటున్నారు. ప్రస్తుతం జనాభాకు అనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లు లేకపోవడంతో పలు గ్రామాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. రాష్ట్రంలో 12769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జనాభాకు అనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లను నియమిస్తే మరికొంత మందికి ఉపాధి కలగడంతో పాటు గ్రామాల్లో పారిశుద్య పనులను మరింత వేగవంతం చేయవచ్చు. గ్రామాల్లో అభివృద్ధి పనుల్లో వారు కూడా భాగస్వామ్యం అవుతున్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సమస్యలను పరిష్కరించడంలో వారు చేస్తున్న కృషి ఎనలేనిది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం వారి పనిని మరింత ప్రోత్సహించేందుకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారు పడుతున్న శ్రమకు ప్రోత్సాహకంగా పేర్కొనవచ్చు. ప్రభుత్వ నిర్ణయాన్ని పారిశుద్య కార్మికులు స్వాగతిస్తున్నారు. అయితే తమ ఇబ్బందులను గుర్తించి వేతనాలను పెంచి నెలవారీగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వేతనం పెంపు పట్ల హర్షం ప్రకటిస్తున్నారు.



# పిరికిపంద చర్యలకు పాల్పడుతూ నీతులు వల్లిస్తున్న మావోయిస్టు పార్టీ

**-ఏఎస్పీ పరితోష్ పంకజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఉనికిని చాటుకోవడానికే మావోయిస్టులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారి ఏజెన్సీ ప్రాంత అమాయకపు ఆదివాసీ ప్రజలపై మావోయిస్టులు వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలను అమలు చేయడంలో భాగంగా వరికి విద్య, వైద్యం, ఆరోగ్యం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. డబ్బులు వసూల్లే లక్ష్యంగా మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ కింద స్థాయి కేడర్‌లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు అమాయకులైన ఆదివాసీలపై అనేక రకాలుగా వేదింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలల్లోని మైనర్ బాలబాలికలను, యువకులను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకుని వారికి చిత్రహింసలకు గురి చేస్తున్నారని తెలియజేశారు. జిల్లా ఎస్పీ డా.వినీత్ జీ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇటీవల జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూత ద్వారా ఆకర్షితులై నిషేధిత మావోయిస్టు పార్టీ నుండి బయటకు రావాలనుకుంటున్న దళ సభ్యులు, నాయకులను అగ్రనాయకులు వేధిస్తున్నారని తెలియజేశారు.

# సీఈఆర్ క్లబ్‌లో నూతన బాస్కెట్ బాల్ కోర్టు, వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

**కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:**





కొత్తగూడెం సీఈఆర్ క్లబ్‌లో నూతన బాస్కెట్ బాల్ కోర్టు, వేసవి శిక్షణా శిబిరాన్ని డైరెక్టర్ (పా) బలరాం ప్రారంభించారు. పిల్లలు విద్యార్థనతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యంగా ఉండటానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు సింగరేణి సంస్థ సమీప ప్రాంత పిల్లల కోసం ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. మనం ఆడే క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగు పడుతుందని, క్రీడలు మానసిక శారీక ఉల్లాసానికి చక్కగా ఉపకరిస్తాయని అన్నారు. అంతేకాకుండా వివిధ అడ్మీషన్ టెస్టులు, ఉద్యోగ అవకాశాలు సంబంధించి కూడా క్రీడాకారులకు రిజర్వేషన్ ఉంటుందని అన్నారు. జీఎం పర్సనల్ బసవయ్య, కుమార్‌రెడ్డి, సివిల్ ఎజీఎం సూర్యనారాయణ, డీజీఎంలు కే.శ్రీనివాసరావు, దన్పాల్ శ్రీనివాస్, డీవైఎస్ఈ సివిల్ రవి, డీవైపీఎం గట్టుస్వామి, టీబీజీకేఎస్ ప్రతినిధి జేబీ మోహన్, పాస్‌నెట్, సుందర్‌రాజ్, కేఆర్ఎల్ రెడ్డి, ఇజాజ్ షరీఫ్, ఉద్యోగులు పాల్గొన్నారు.